APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | ఆదివారం | 24 మే 2026 | సంపుటి : 17 | సంచిక : 253 | పేజీలు : 12 | వెల : 5/-



జింఖానా క్లబ్ స్వాధీనానికి నోటీసులు

2లో..


## రిపోర్టర్లు కావలెను

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రిక లో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్


# పిల్లల మిస్సింగ్.. కిడ్నాపింగే!

- దేశంలో పెరుగుతున్న చిన్నారుల అదృశ్యం కేసులు
- చిన్నారుల అంతర్ధానంపై సుప్రీంకోర్టు ఆందోళన
- కిడ్నాప్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేయండి
- అన్ని రాష్ట్రాలకు సుప్రీం ధర్మాసనం కీలక ఆదేశం




**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**

దేశవ్యాప్తంగా నానాటికీ పెరిగిపోతున్న చిన్నారుల అదృశ్యం కేసులపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుతం దేశంలో దాదాపు 47,000 మంది చిన్నారుల ఆచూకీ లభించకుండా పోయిందని, ప్రతి ఏటా ఈ బ్యాక్‌లాగ్ పెరుగుతుండటంపై తీవ్ర అసంతృప్తిని వెలిబుచ్చింది. ఈ వ్యవస్థాగత లోపాలను సరిదిద్దడానికి, అంతర్రాష్ట్ర మానవ అక్రమ రవాణా ముఠాల నెట్‌వర్క్‌ను ఛేదించడానికి సుప్రీంకోర్టు సంచలన ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ అహసానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ ఆర్. మహాదేవన్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం.. చిన్నారుల అదృశ్యం

మిగతా 2వ పేజీలో..



## మర్యాద కావాలా నాయినా!

- భారత్ నుంచి నేర్చుకోండి
- అమెరికాకు ఇరాన్ హితబోధ

2లో..



## వరుసగా మూడోసారి పెట్రో ధరల పెంపు

- పెట్రోల్‌పై 87 పైసలు,
- డీజిల్‌పై 91పైసల వాయింపు

2లో..



## ఏఐ.. పోలీస్!

- తొలి ఎఐ ఆధారిత ఫిర్యాదు రికార్డర్
- యాప్ రూపొందించినట్లు సజ్జనార్ వెల్లడి

దేశంలోనే తొలి ఎఐ ఆధారిత ఫిర్యాదు రికార్డర్ 'ఎఐ కాప్‌రైటర్' యాప్‌ను హైదరాబాద్ సిపి సజ్జనార్ శనివారం ఆవిష్కరించారు.

2లో..

# భారత్.. అమెరికా ఫ్రెండ్లీ బిజినెస్!



- భద్రత, వాణిజ్య, సాంకేతిక రంగాల్లో సహకారం
- అమెరికాకు భారత్ కీలక భాగస్వామి
- ప్రధాని మోడీతో అమెరికా విదేశాంగ మంత్రి రూబియో చర్చలు

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**

భద్రత, వాణిజ్యం, సాంకేతిక రంగాలలో అమెరికా-భారత్ సహకారాన్ని మరింతగా పెంపొందించే మార్గాలపై ప్రధాని మోదీతో చర్చించినట్లు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో పేర్కొన్నారు. తమ దేశానికి భారత్ ఓ కీలక భాగస్వామి అన్నారు. అమెరికా- భారత్ మధ్య వాణిజ్య సంబంధాలు మరింత బలపడుతున్నాయని.. భారతీయ కంపెనీలు తమ దేశంలో 20 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టాయని తెలిపారు. నాలుగు రోజుల

మిగతా 2వ పేజీలో..

# యాదాద్రిలో సీఎం

- వందకోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- రూ.43.80 కోట్లతో వేదపాఠశాలకు భూమిపూజ



**యాదగిరిగుట్ట, నీలగిరివార్త :**

యాదగిరిగుట్టలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా రూ.100 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. శనివారం ఉదయం యాదగిరిగుట్టకు చేరుకున్న సీఎం రేవంత్ శ్రీలక్ష్మీనర్సింహ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం రూ.43.80 కోట్లతో నిర్మించనున్న వేద పాఠశాలకు రేవంత్ శంకుస్థాపన చేశారు. కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతితో కలిసి వేదపాఠశాలకు భూమి పూజ చేశారు. అనంతరం రూ.9.87 కోట్లతో కొండపై స్వామివారి నిత్య కల్యాణ మండపం నిర్మాణానికి, రూ.1.41 కోట్లతో వైకుంఠ ద్వారం నుంచి కొండపైకి వెళ్లే మెట్ల మార్గం పై కప్పు నిర్మాణానికి, రూ.1.35 కోట్లతో నిర్మించనున్న రథశాల వైపు మాడవీధులకు మెట్ల నిర్మాణానికి, రూ.43.12 కోట్లతో డార్మిటరీ హాల్స్,

మిగతా 2వ పేజీలో..

# యువత ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి

- దేశవ్యాప్తంగా రోజ్‌గార్ మేళాలో 51 వేల మందికి ఉద్యోగాలు
- ఇప్పటివరకు 12.5 లక్షల మందికి ఉద్యోగావకాశాలు
- 19వ రోజ్‌గార్ మేళాలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి




**హైదరాబాద్, నీలగిరివార్త :**

దేశవ్యాప్తంగా 47 ప్రాంతాల్లో జరిగిన రోజ్‌గార్ మేళాలో 51 వేల మందికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. యువత స్వయం సమృద్ధి సాధించి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. శనివారం నాడు బోయిగూడలోని రైల్ కళారంగ్‌లో జరిగిన 19వ రోజ్‌గార్ మేళాలో కేంద్ర మంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈరోజు 220 మంది కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్నారన్నారు. 2022లో దీపావళి రోజున మొదలైన రోజ్‌గార్ మేళా ద్వారా ఇప్పటివరకు 12.5 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామని వెల్లడించారు. ఇది కేవలం ఉద్యోగాల కార్యక్రమం కాదని, యువత భవిష్యత్తు కోసం మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన పెద్ద మిషన్ అని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ

మిగతా 2వ పేజీలో..

# రెండోవిడతలో రెండున్నర లక్షల ఇళ్లు

- ప్రతి నియోజకవర్గానికి 2 వేల చొప్పున మంజూరు
- పాత ఇందిరమ్మ ఇళ్ల పూర్తికి నిధులు కేటాయింపు
- 1న కొరారి గ్రామంలో ఆదివాసీల ఇందిరమ్మ కాలనీ ప్రారంభం
- కేబినేట్ నిర్ణయాలను వివరించిన మంత్రి పొంగులేటి



**హైదరాబాద్, నీలగిరివార్త :**

రాష్ట్రంలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. మొత్తం 2 లక్షల 50 వేల మంది పేద కుటుంబాల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రతి నియోజకవర్గానికి 2 వేల చొప్పున ఇళ్లను మంజూరు చేయాలని నిర్ణయించింది. కేబినేట్ వివరాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ కుమార్ మీడియాకు వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించి గోడలు, శ్లాబు దశలో నిలిచిపోయిన వాటిని కూడా పూర్తి చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. పునాదులు పూర్తయి గోడలు, శ్లాబు పడని ఇళ్లకు రూ.3 లక్షలు, గోడలు పూర్తయి శ్లాబు నిలిచిపోయిన ఇళ్లకు రూ.2 లక్షలు చొప్పున అందిస్తాం. అసంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పూర్తి

మిగతా 2వ పేజీలో..



## ఎండల తీవ్రతపై అలర్ట్

- వడదెబ్బకు 16 మంది మృతి చెందినట్లు గుర్తింపు
- మృతుల కుటుంబాలకు 4లక్షల చొప్పున పరిహారం
- పరిస్థితిపై అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష

2లో..



## వ్యాపార ఎదుగుదలకు తోడ్పడాలి

చార్టెడ్ అకౌంటెంట్లకు కేటీఆర్ హితవు

2లో..



## పర్సంటేజీ అయితేనే సినిమా ఆడుద్ది

- పెద్ది సినిమా నుంచే మొదలు పెడదాం
- రెంటల్ సిస్టమ్ కాలంచెల్లిన విధానం
- తెలంగాణ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్


2లో..



## జగ్గారెడ్డి ఆంధ్రా జపం!

- ఎపికి ప్రత్యేక హోదా కాంగ్రెస్‌తోనే సాధ్యమని వెల్లడి
- రాహుల్ ప్రధాని ఐతేనే ఆంధ్రకు లబ్ధి అని వ్యాఖ్యలు
- బీజేపీ రాజ్యాంగాన్ని రద్దు చేసే కుట్ర చేస్తోందని ఆరోపణలు
- మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి

2లో..



2లో..

## పుష్కర స్నానాలకు పుష్కలం నిధులు!

గోదావరి పుష్కరాలకు వెయ్యి కోట్లు

- జూనియర్ కాలేజీల్లో మిడ్‌డే మీల్స్
- గంగాధర కాలేజీలో పోస్టుల భర్తీ
- కేసముద్రం ఫైర్‌స్టేషన్‌కు 18 పోస్టులు మంజూరు
- తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం

# ప్రజల ఆరోగ్యం ప్రభుత్వం బాధ్యత

- ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి
- ఆరోగ్యమే మనకు అసలు సంపద
- యోగా జీవితంలో భాగం కావాలి
- ఆగస్టు 15 నాటికి ఏపీ రాష్ట్రమంతటా సంజీవని
- కంద్రిగలో 'సంజీవని' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు




**చిత్తూరు, నీలగిరివార్త :**

ఆహారమే ఔషధం, వంటశాలే ఔషధశాల. ఈ మాట నేను ఎప్పుడూ చెబుతాను. మనం తినే ఆహారమే మనకు తిరుగులేని ఆరోగ్యాన్ని అందిస్తుంది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. శనివారం చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం, యాదమరి మండలం కంద్రిగలో నిర్వహించిన 'సంజీవని' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. తన వరకు తాను పూర్తి ఆహార నియమాలు పాటిస్తానని, మంచి అలవాట్లు, మంచి ఆహారం, వ్యాయామం, మంచి ఆలోచనల

మిగతా 2వ పేజీలో..

# హరీష్‌రావువి పగటి కలలు

- అధికారంలోకి రావడం కల్ల
- ఫ్యూచర్ సిటీపై బాధ్యాతా రాహిత్య ప్రకటన
- అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా బిఆర్ఎస్
- మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్, నీలగిరివార్త :**

ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు బాధ్యతా రాహిత్యంగా మాట్లాడుతున్నారని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. ఇది బ్లాక్ మెయిల్ రాజకీయమని మండిపడ్డారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలా? వద్దా? ఆయన చెప్పాలన్నారు. 'ఇలా చేస్తే పెట్టుబడులు రావు. పక్క రాష్ట్రాలకు వెళ్తాయి. ఫ్యూచర్ సిటీలో కాలుష్యకారక పరిశ్రమలు ఉండవు. దాన్ని రద్దు చేస్తామనడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని

మిగతా 2వ పేజీలో..



## మాసాబ్ ట్యాంక్‌లో దారుణ ఘటన

- న్యాయవాదిని కారుతో ఢీకొట్టి చంపిన దుండగులు
- కారు నంబర్ ఆధారంగా పోలీసుల దర్యాప్తు

2లో..

# వరుసగా మూడోసారి పెట్రో ధరల పెంపు

**పెట్రోల్‌పై 87 పైసలు, డీజిల్ పై 91 పైసల వాయింపు**



**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** పెట్రోల్, డీజిల్ ధరలు వరుసగా మూడోసారి పెరిగాయి. శనివారం పెట్రోల్‌పై 87 పైసలు, డీజిల్‌పై కేంద్ర ప్రభుత్వం 91 పైసలు పెంచింది. 10 రోజుల్లో ధరలు పెంచటం ఇది మూడోసారి. 15వ తేదీ తర్వాత 19.. ఆ తర్వాత 23వ తేదీ.. అంటే ధరలపెంపు మధ్య 4రోజుల గ్యాప్‌ఉండేలా చూసుకుంటున్నారు.

# వ్యాపార ఎదుగుదలకు తోడ్పడాలి

**చార్టెడ్ అకౌంటెంట్లకు కెటిఆర్ హితవు**

**హైదరాబాద్, నీలగిరివార్త :** చార్టర్డ్ అకౌంటెంట్లు కేవలం పన్నుల లెక్కలకే పరిమితం కాకూడదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. వ్యాపారాలను వృద్ధి చేసే సలహాదారులుగానూ ఎదగాలని ఆకాంక్షించారు. కృత్రిమ మేధను తమ వృత్తిలో భాగం చేసుకోవాలన్నారు. గచ్చిబౌలిలో 'ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా' స్నాతకోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భవిష్యత్తులో వ్యాపార అవకాశాల్లో సీఏల పాత్ర అత్యంత కీలకమని.. ట్యాక్సులు, జీఎస్టీ, వ్యాపారాల విస్తరణలో వారి అవసరం చాలా ఉందన్నారు. సీఏలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఆయన సత్కరించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల త్యాగాలను, కష్టాన్ని ఎప్పటికీ మరువకూడదని.. వారిని ఎల్లప్పుడూ గౌరవించాలని సూచించారు.



# బక్రీద్ సెలవు 28న!

**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలుగు రాష్ట్రాల్లో బక్రీద్(ఈద్ అల్-అధా) పండుగ తేదీ మారింది. దుల్ హిజ్జా నెలవంక దర్శనం ఆలస్యం కావడంతో మే 28న బక్రీద్ సెలవు దినంగా ప్రకటిస్తూ ప్రభుత్వాలు ఉత్తర్వులు జారీచేశాయి. దీంతో ఆ రోజున అన్ని ప్రభుత్వ కార్యాలయాలు సహా విద్యాసంస్థలు, బ్యాంకులకు సెలవు ఉండనుంది. అయితే.. చంద్రుని దర్శనం ఆధారంగా సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లలో మాత్రం ఈ నెల 27న(బుధవారం) ఈ పండుగను జరుపుకోనున్నారు. తొలుత ప్రకటించిన దాని ప్రకారం.. మే 27న ఉండగా, దానిని మే 28 గురువారం నాటికి మారుస్తూ ఇరు తెలుగు రాష్ట్రాలు అధికారిక ఉత్తర్వులు జారీచేశాయి.

# మర్యాద భారత్ నుంచి నేర్చుకోండి

**అమెరికాకు ఇరాన్ హితబోధ**

**ముంబై, నీలగిరివార్త డెస్క్:** అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో భారత్ పర్యటనకు వచ్చిన నేపథ్యంలో ఇరాన్ వ్యంగ్యంగా స్పందించింది. ఇరాన్ ముంబై కాన్సులేట్ సోషల్ మీడియా వేదికగా రుబియోను ఉద్దేశిస్తూ 'భారతీయుల నుంచి కొంచెమైనా మర్యాద, సంస్కారం నేర్చుకోండి' అంటూ ఎక్స్ ఖాతాలో వ్యంగ్యంగా ఓ పోస్ట్ చేసింది. అమెరికా-భారత్‌ల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మెరుగు పరిచేందుకు మార్కో రుబియో ప్రస్తుతం పర్యటనకు వచ్చారు. యుద్ధం ముగింపు చర్చలు జరుగుతుతన్న ప్రస్తుత తరుణంలో అమెరికాకు చెందిన కొందరు నేతల డిమాండ్లు, ప్రవర్తనపై ఇరాన్ తీవ్ర ఆగ్రహంగా ఉంది. ఇరాన్ తమ డిమాండ్లకు తలొగ్గకుంటే మరోసారి సైనిక చర్యకు దిగుతామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే హెచ్చరించారు. అమెరికా ఉపాధ్యక్షుడు, రక్షణ మంత్రి కూడా ఇరాన్‌కు హెచ్చరికలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ముంబైలోని ఇరాన్ కాన్సులేట్ అమెరికా విదేశంగా మంత్రికి చురక అంటించింది.

# తొలి ఎఐ ఆధారిత ఫిర్యాదు రికార్డర్

**యాప్ రూపొందించినట్లు సజ్జనార్ వెల్లడి**

**హైదరాబాద్, నీలగిరివార్త :** దేశంలోనే తొలి ఎఐ ఆధారిత ఫిర్యాదు రికార్డర్ 'ఎఐ కాప్‌రైటర్' యాప్‌ను హైదరాబాద్ సిపి సజ్జనార్ శనివారం ఆవిష్కరించారు. దీని ద్వారా 10కి పైగా భాషల్లో ఫిర్యాదులు నమోదు చేసే అవకాశం ఉందన్నారు. చెప్పిన విషయాలను వెంటనే టెక్స్ట్‌గా మార్చి అనువదించవచ్చని చెప్పారు. ఫిర్యాదు వివరాలు ఆటోమేటిక్‌గా పిడిఎఫ్ రూపంలో సేవ్ అయ్యే సదుపాయం ఉందన్నారు. వలస కార్మికులు, పర్యాటకులు, మహిళలు, వృద్ధులకు పెద్ద ఊరట లభిస్తుందని తెలిపారు. తొలుత హైదరాబాద్ పరిధిలోని 80కి పైగా పోలీస్‌స్టేషన్లలో ఈ యాప్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు.

# పర్సంటేజీ అయితేనే సినిమా ఆడుద్ది

**తెలంగాణ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్**

**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. పెద్ది సినిమా విడుదల చేయాలంటే తమకు పర్సెంటేజ్ ఇవ్వాల్సిందేనని స్పష్టం చేసింది. ఇకపై ఏ సినిమా అయినా పర్సంటేజ్ కావాలని తెలంగాణ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ తేల్చి చెప్పింది. శనివారం తెలంగాణ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ సభ్యులు మీడియాతో మాట్లాడుతూ.. ' 10,15 ఏళ్ల కింద థియేటర్స్‌కి మంచి రెవెన్యూ ఉండేది. ఇప్పుడు ఎగ్జిబిటర్స్‌కి రెవెన్యూ రావడం లేదు. కానీ, నిర్మాతలకు 14 రకాలుగా ఆదాయం వస్తోంది'.. పర్సంటేజ్ విధానం కొత్త విషయం కాదు. అన్ని రాష్ట్రాల్లో ఇప్పటికే ఉంది. కాబట్టి కూర్చుని పర్సంటేజ్‌ను తేల్చండి. అన్ని సినిమాల రిలీజ్ సాఫీగా జరుగుతుంది. అని అన్నారు.

# మాసాబ్ ట్యాంక్‌లో దారుణ ఘటన

**న్యాయవాదిని కారుతో ఢీకొట్టి చంపిన దుండగులు**

**హైదరాబాద్, నీలగిరివార్త :** హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ ప్రాంతంలో న్యాయవాది ఖాజా మొహియుద్దీన్‌పై ప్రత్యర్థులు దాడికి తెగబడ్డారు. శనివారం ఉదయం ఇంటి నుంచి బయటకు వచ్చిన న్యాయవాదిని దుండగులు కారుతో బలంగా ఢీకొట్టి పరారయ్యారు. కారు ఢీకొట్టిన వెంటనే న్యాయవాది గాల్లోకి ఎగిరి కిందపడ్డారు. దీంతో ఆయనకు తీవ్రమైన గాయాలయ్యాయి. కుటుంబసభ్యులు.. మొహియుద్దీన్‌ను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు.అయితే ఆయన అప్పటికే మృతి చెందారు. న్యాయవాదిపై హత్యాయత్నం దృశ్యాలు సీసీటీవీ కెమెరాలో రికార్డ్ అయ్యాయి. ఈ ఘటనపై నాంపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. న్యాయవాదిపై దాడికి గల కారణాలు, ఆయనపై ఎవరు దాడి చేశారనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

# జింఖానా క్లబ్ స్వాధీనానికి నోటీసులు

**రక్షణ శాఖకు అప్పగించాలని ఆదేశం**

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** దేశంలోనే అతి పురాతన క్లబ్‌లలో ఒకటైన లూటియన్స్ ఢిల్లీలోని జింఖానా క్లబ్‌ను ప్రాంగణాన్ని జూన్ 5 లోగా సర్కార్ కు అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం కోరింది. రక్షణ మౌలిక సదుపాయాలు బలోపేతం చేసేందుకు, ప్రజా భద్రతాప్రయోజనాల కోసం ఇంపీరియల్ ఢిల్లీ జింఖానా క్లబ్ లిమిటెడ్ ఆధీనంలో ఉన్న 27.3 ఎకరాల స్థలాన్ని రక్షణ శాఖకు అప్పగించాలని ఆదేశించింది. ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ రోడ్‌లో ఉన్న ప్రాంగణాన్ని గతంలో సామాజిక ,క్రీడా క్లబ్‌ను నిర్వహించే నిర్దిష్ట ప్రయోజనం కోసం ఇంపీరియల్ ఢిల్లీ జింఖానా క్లబ్ లిమిటెడ్‌కు లీజుకు ఇచ్చినట్లు మే 22న జారీ చేసిన అధికారిక ఉత్తర్వులో పేర్కొంది. ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారం.. జూన్ 5న ఆ ప్రాంగణాన్ని భూమి ,కార్యాలయ భవనాన్ని స్వాధీనం చేసుకోనుంది. ప్రభుత్వం తరపున ఆ శాఖ సాంకేతిక విభాగం స్వాధీనం చేసుకుంటుందని తెలిపింది. 1913లో ఢిల్లీ జింఖానా క్లబ్ ప్రారంభమైంది. లోక్ కళ్యాణ్ మార్గ్‌లోని ప్రధానమంత్రి నివాసానికి ఆనుకొని, లూటియన్స్ ఢిల్లీ నడిబొడ్డున ఉంది. అప్పట్లో దీనిని ఇంపీరియల్ ఢిల్లీ జింఖానా క్లబ్ అని పిలిచేవారు. 1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇంపీరియల్ అనే పదాన్ని తొలగించారు.

# పుష్కర స్నానాలకు పుష్కలం నిధులు!

- గోదావరి పుష్కరాలకు వెయ్యి కోట్లు
- తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం



**హైదరాబాద్, నీలగిరివార్త :** వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల నేపథ్యంలో.. సంబంధిత పనులకు రూ.వెయ్యి కోట్ల కేటాయిస్తూ తెలంగాణ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. తొలి విడతగా రూ.300 కోట్ల మంజూరుకు పచ్చజెండా ఊపింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ భేటీలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. జూనియర్ కళాశాలల్లోనూ మధ్యాహ్న భోజనం పథకం అమలుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అల్పాహారం, పాలు అందించాలని నిర్ణయించింది. అస్సాం రైఫిల్స్, బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్ సెంటర్ల ఏర్పాటుకు కరీంనగర్ జిల్లాను ఎంపిక చేసింది. కేసముద్రం ఫైర్‌స్టేషన్‌కు 18 పోస్టుల మంజూరుకు అంగీకారం తెలిపింది.

# యాదాద్రిలో సిఎం



మొదటిపేజీ తరువాయి..

దీక్షాపరుల సదన్ నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఉదయం ప్రత్యేక హెలికాప్టర్లో యాదగిరిగుట్ట పెద్ద గుట్టపైకి చేరుకున్న సీఎంకి.. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, కలెక్టర్ అనురాగ్ జయంతి స్వాగతం పలికారు. యాదగిరిగుట్టపై ముఖ్యమంత్రి సంప్రదాయ వేదపాఠశాల భవనానికి శంకుస్థాపన చేశారు. కంచి కామకోటి పీఠాధిపది శ్రీశంకరవిజయేంద్ర సర్వస్వతి స్వామి సమక్షంలో ఈ క్రతువు జరిగింది. రూ.43.79 కోట్లతో క్షేత్రంలోని పెద్దగుట్ట ఆలయ నగరి లేఅవుట్ వద్ద 15 ఎకరాల విస్తీర్ణంలో వేదపాఠశాల భవనం నిర్మించనున్నారు. వచ్చే రెండేళ్లలో నిర్మాణం పూర్తి చేసి తరగతులు ప్రారంభించనున్నారు. అనంతరం శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని సీఎం దర్శించుకున్నారు.

# జగ్గారెడ్డి ఆంధ్రా జపం!

**ఎపికి ప్రత్యేక హోదా కాంగ్రెస్‌తోనే సాధ్యమని వెల్లడి**



**హైదరాబాద్, నీలగిరివార్త :** ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదాపై తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అయితేనే ఏపీకి ప్రత్యేక హోదా వస్తుందని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కోసమైనా రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని ఏపీ ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. హైదరాబాద్ గాంధీ భవన్‌లో జగ్గారెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీకి ప్రత్యేక హోదా సహా పలు అంశాలపై స్పందించారు. రాజ్యాంగాన్ని తీసేసే కుట్ర బీజేపీ చేస్తోంది. రాజ్యాంగ పరిరక్షణ కోసం రాహుల్‌గాంధీ పాటు పడుతున్నారు. ఆయన ఎక్కడికి వెళ్లినా ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. ఎన్నికల కమిషన్ ద్వారా ఓటు చోరీ చేసి కమలం పార్టీ అధికారంలోకి వచ్చింది. ఓట్లను దొంగిలించి ఎంపీ సీట్లు గెలిచింది. దేవుడి పేరుతో, మతం పేరుతో, దొంగ ఓట్లతో ఆ పార్టీ గెలుస్తోంది. దేశ ప్రజలు ఇప్పటికే ప్రమాదంలో ఉన్నారు. రాజ్యాంగాన్ని తీసేస్తే మరింత ప్రమాదంలో పడతారు. దేశం 67 ఏళ్ల పాలనలో రూ.54 లక్షల కోట్ల అప్పు చేస్తే.. బీజేపీ అధికారంలోకి వచ్చాక రూ.1,047 లక్షల కోట్ల అప్పులు చేసింది. అధికారం చేపట్టిన తర్వాత మోదీ చేసిన మంచి ఒక్కటి చెప్పండి' అని మండిపడ్డారు.


# పిల్లల మిస్సింగ్.. కిడ్నాపింగే!



మొదటిపేజీ తరువాయి..

కేసులను కేవలం 'మిస్సింగ్' కేసులుగా కాకుండా, అంతర్రాష్ట్ర ముఠాల కిడ్నాప్ కోణంలోనే దర్యాప్తు చేయాలని స్పష్టం చేసింది. పోలీసుల వద్ద ఉన్న క్రిమినల్ ట్రాకింగ్ డేటాబేస్, చైల్డ్ వెల్ఫేర్ అథారిటీల వద్ద ఉన్న 'విశాల్ వాసిల్య' డేటాబేస్ మధ్య సమన్వయం లేకపోవడాన్ని కోర్టు తప్పుపట్టింది. ఈ క్రమంలో సుప్రీంకోర్టు ఐదు కీలక ఆదేశాలను జారీ చేసింది. దేశంలోని వివిధ సంస్థలు నిర్వహిస్తున్న చిన్నారుల డేటాబేస్‌లన్నింటినీ అనుసంధానం చేయాలని కేంద్ర హోంశాఖను కోర్టు ఆదేశించింది. చాలా జిల్లాల్లో మానవ అక్రమ రవాణా నిరోధక విభాగాలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏదైనా చైల్డ్ మిస్సింగ్ కేసు నమోదైన వెంటనే.. అధికారులు ప్రాథమికంగా దానిని కిడ్నాప్ లేదా అపహరణగా భావించి దర్యాప్తు ప్రారంభించాలి. దీనివల్ల ప్రొసీజర్ ఆలస్యం కాకుండా దర్యాప్తులో సీరియస్‌నెస్ వస్తుందని కోర్టు పేర్కొంది. ఒకవేళ ఆ కేసులో హ్యూమన్ ట్రాఫికింగ్ అనుమానాలు ఉంటే.. నిబంధనల ప్రకారం 4 నెలలు వేచి చూడకుండా వెంటనే కేసును బదిలీ చేయాలని స్పష్టం చేసింది.

# ఎండల తీవ్రతపై ప్రభుత్వం అలర్ట్



**హైదరాబాద్, నీలగిరివార్త :** రాష్ట్రవ్యాప్తంగా హీట్ వేవ్‌పై హై అలర్ట్ ప్రకటించినట్లు తెలంగాణ రెవెన్యూ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. తీవ్ర ఉష్ణోగ్రతలపై మంత్రి పొంగులేటి సచివాలయంలో శనివారం అత్యవసర సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై మంత్రి దిశానిర్దేశం చేశారు. వడగాల్పులతో 7 జిల్లాల్లో 16 మంది మృతిచెందారని తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.4లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నట్లు ప్రకటించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో నష్టపరిహారం ఇస్తున్నామని స్పష్టం చేశారు. వచ్చే 3 రోజులు మరింత తీవ్రంగా హీట్ వేవ్ ఉండనుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని మార్గనిర్దేశం చేశారు. ప్రజల ప్రాణ రక్షణె తమ ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని తెలిపారు. వడగాల్పులతో ఒక్క ప్రాణం కూడా కోల్పోకూడదని చెప్పుకొచ్చారు.

# భారత్.. అమెరికా ఫ్రెండ్లీ బిజినెస్!

మొదటిపేజీ తరువాయి..

పర్యటన నిమిత్తం భారత్‌కు చేరుకున్న మార్కో రూబియో ప్రధాని మోదీతో సమావేశమయ్యారు. వైట్‌హౌస్‌ను సందర్శించాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తరపున ఆయన మోదీని ఆహ్వానించారు. సేవాతీర్థ్‌లో గంటకుపైగా ప్రధానితో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. భారత్‌కు ముడి చమురు సరఫరా చేయడానికి తమ దేశం సిద్ధంగా ఉందన్నారు. అదే సమయంలో ప్రపంచఇంధన మార్కెట్‌ను తన ఆధీనంలోకి తీసుకోవడానికి ఇరాన్ చేస్తున్న ప్రయత్నాలను తాము ఎప్పటికీ అంగీకరించబోమన్నారు. ప్రధాని మోదీకి, ట్రంప్‌నకు మధ్య మంచి స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయని రూబియో అన్నారు. వారిద్దరూ కేవలం తాత్కాలిక ప్రయోజనాల గురించే కాకుండా దీర్ఘకాలిక ప్రయోజనాలపైనా దృష్టిపెడతారని పేర్కొన్నారు.

# ప్రజల ఆరోగ్యం ప్రభుత్వం బాధ్యత

మొదటిపేజీ తరువాయి..



ద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. యోగా, ధ్యానం, ప్రాణాయామం వంటివి జీవనశైలిలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సంపద ఉన్నవాళ్లకంటే ఆరోగ్యంగా ఉన్నవాళ్లే అదృష్టవంతులని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా 'సంజీవని' కార్యక్రమం ప్రాముఖ్యతను సిఎం వివరించారు. 'రామ రావణ యుద్ధంలో లక్ష్మణుడి ప్రాణాలు కాపాడేందుకు హనుమంతుడు సంజీవనిని తీసుకొచ్చారు. అదే స్ఫూర్తితో, డిజిటల్ హెల్త్ రికార్డులతో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఈ కార్యక్రమానికి 'సంజీవని' అని పేరు పెట్టాం. సంపద కంటే ఆరోగ్యమే గొప్పది. అందుకే ఆరోగ్యమే మహాభాగ్యమని పెద్దలు అన్నారు' అని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రపంచస్థాయి వైద్య సేవలను ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఆగస్టు 15 నాటికి రాష్ట్రమంతటా సంజీవని పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరికీ ఒక ఏఐ డాక్టర్ ఉంటారని తెలిపారు. సంజీవని పథకం విస్తరణలో భాగంగా డబ్బు, హోదా, కార్లు ఎన్ని ఉన్నా.. అన్నింటికీ మించింది ఆరోగ్యమేనని గుర్తు చేశారు. సంజీవని పథకం కింద ఇంటి నుంచే 74 రకాల వైద్య పరీక్షలు చేయించుకునే అవకాశముందన్నారు.

# యువత ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి

మొదటిపేజీ తరువాయి..

ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ కంపెనీల్లో కూడా కోట్ల సంఖ్యలో ఉద్యోగాలు వస్తున్నాయని అన్నారు. స్టార్టప్స్, యూనికార్న్ వల్ల యువత ఉద్యోగాలు అడిగే స్థాయి నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి వచ్చిందని కేంద్రమంత్రి అన్నారు. రోడ్లు, ఎయిర్‌పోర్టులు, రైల్వేలు, మెట్రోలు, ఇండస్ట్రియల్ కారిడార్లు వంటి ప్రాజెక్టులతో భారీగా ఉపాధి పెరుగుతోందన్నారు. దేశంలో ప్రతి సంవత్సరం రూ.12 లక్షల కోట్ల ఇన్‌ఫ్రా పనులు జరుగుతున్నాయని వివరించారు. ప్రతి లక్ష కోట్ల పెట్టుబడికి 14 నుంచి 15 లక్షల ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. యువతను మోదీ 'వికసిత భారతానికి సూపర్ హీరోలు'గా చూస్తున్నారని అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా కోట్ల మంది యువతకు శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. భారత యువత ప్రపంచ స్థాయిలో రాణిస్తోందని కిషన్ రెడ్డి అన్నారు. సెమీకండక్టర్లు, స్పేస్, డ్రోన్ టెక్నాలజీలో భారత్ ముందుకు వెళ్తోందన్నారు.

# రెండోవిడతలో రెండున్నర లక్షల ఇళ్లు

మొదటిపేజీ తరువాయి..

చేసేందుకు నియోజకవర్గానికి 500 ఇళ్లకు చొప్పున నిధులు కేటాయిస్తూ క్యాబినెట్ తీర్మానించింది. తొలి విడతలో నిర్మాణం ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్లలో జూన్ రెండు నాటికి దాదాపు లక్ష ఇళ్ల గృహ ప్రవేశాలు జరుగుతాయి. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం కొఠారి గ్రామంలో కొలాం ఆదివాసీలకు ప్రభుత్వం కట్టించిన 28 ఇందిరమ్మ ఇళ్లను జూన్ 1వ తేదీన ప్రారంభించాలని నిర్ణయించాం. జూన్ 1వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,రాష్ట్ర మంత్రులంతా అక్కడికి వెళ్లి ఈ కార్యక్రమంలో పాల్గొంటాం అని మంత్రి పొంగులేటి తెలిపారు. హైదరాబాద్ మహానగరం క్యూర్ పరిధిలోని 24 నియోజకవర్గాల్లో అల్పాదాయ వర్గాల వారి కోసం లక్ష ఇళ్లు నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వివిధ దఫాలుగా చేసిన సర్వేల ప్రకారం 15 వేల కుటుంబాలు గుడిసెల్లో నివాసం ఉంటున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. వెంటనే ఆ కుటుంబాల న్నింటికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందించాలని రాష్ట్ర క్యాబినెట్ తీర్మానించింది. గుడిసెలు లేని ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణను నిలపాలని క్యాబినెట్ నిర్ణయించింది. వచ్చే ఏడాది జూన్ 26 నుంచి జులై 7వ తేదీ వరకు జరగనున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి వివిధ పనులు చేపట్టేందుకు రూ.1000 కోట్ల నిధులకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో తొలి విడతగా రూ.300 కోట్లు మంజూరుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. విద్యుత్ పంపిణీ, మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఖీఆఉాలో చేరేందుకు తెలంగాణ డిస్కంలు తయారు చేసిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

# హరీష్‌రావువి పగటి కలలు

మొదటిపేజీ తరువాయి..

బీఆర్ఎస్ అడ్డుకుంటోందని మంత్రి ఆరోపించారు. ఆ పార్టీ బ్లాక్‌మెయిలింగ్ రాజకీయాలకు యత్నిస్తోందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటిరోజు నుంచే బీఆర్ఎస్ నేతలు విమర్శలే ప్రధాన అంశంగా ముందు కెళ్తున్నారని తెలిపారు. జంట నగరాలకు సంబంధించిన మెట్రోను విస్తరించాలనుకుంటే అడ్డుకుంటున్నారని బీఆర్ఎస్ పార్టీ నేతలపై మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు చీప్ పాలిటిక్స్.. బ్లాక్ మెయిల్ పాలిటిక్స్ చేయొద్దని అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ఎక్కడ అభివృద్ధి చేస్తే అక్కడ ఆపుతామంటే ఎలా అని ప్రశ్నించారు. ప్రజలు కోరుకున్నది తప్పకుండా చేసి తీరుతామన్నారు. వేలాది కోట్లు పెడతామని మల్టీ నేషనల్ కంపెనీలు వస్తున్నాయని.. ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామంటే పెట్టుబడిదారులు భయపడరా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్ తెచ్చిన మెట్రోనే ముందుకు సాగిందని మంత్రి తెలిపారు. తాము ఎన్ని కిలోమీటర్లు తెచ్చామో అన్ని కిలోమీటర్లు మాత్రమే మెట్రో వచ్చిందని చెప్పారు. మెట్రోను విస్తరిద్దామంటే అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. పెరిగిన జనాభాకి అనుగుణంగా మెట్రో విస్తరించకూడదా అని ప్రశ్నించారు. అధికారంలోకి వస్తామని మాజీ మంత్రి హరీశ్ రావు పగటి కలలు కంటున్నారని విమర్శించారు. అసెంబ్లీ, పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయిందని.. అయినా ఆ పార్టీ నేతల బుద్ధి మారడం లేదని వ్యాఖ్యానించారు. నగరాన్ని విస్తరించాలని ప్రభుత్వం భావిస్తోందని మంత్రి తెలిపారు. ప్రజల అవసరాలను తీర్చడానికి ప్రణాళికలు రూపొందించామన్నారు. ఇతర నగరాల అభివృద్ధిపై అధ్యయనం చేశామన్నారు. రాబోయే తరాలకు ఉపయోగపడే కార్యాచరణ చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడానికే బీఆర్ఎస్ ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని అడ్డుకోవాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని మంత్రి ఆరోపించారు. ఓటమితో ఎదురైన నిరాశ నుంచి ఇప్పటికీ బయటకి రాలేకపోతున్నారన్నారు. బుల్లెట్ ట్రైన్ తెస్తామంటే.. ఎందుకని బీఆర్ఎస్ నేతలు అడ్డుపడుతున్నారని ఫైర్ అయ్యారు. తెలంగాణ యువతకు మంచి భవిష్యత్తు ఇవ్వొద్దా అని అన్నారు. స్వార్థ రాజకీయాలే తమకి ముఖ్యమని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు విరుచుకుపట్టారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 24 ఆదివారం మే 2026 సంపుటి : 15 సంచిక :362 పేజీలు 12 వెల : 5/-

## తెలంగాణ ఎండల తీవ్రతపై ప్రభుత్వం అలర్ట్

హైదరాబాద్,మే23నీలగిరివార్త::



రాష్ట్రవ్యాప్తంగా హీట్ వేవ్‌పై హై అలర్ట్ ప్రకటించినట్లు తెలంగాణ రెవెన్యూ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. తీవ్ర ఉష్ణోగ్రతలపై మంత్రి పొంగులేటి సచివాలయంలో శనివారం అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అం శాలపై మంత్రి దిశానిర్దేశం చేశారు. వడగాల్పులతో 7 జిల్లాల్లో 16 మంది మృతిచెందారని తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల ఎక్స్ గ్రేషియా ఇస్తున్నట్లు ప్రకటించారు.




### యువత ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి

# ఎదగాలి...

- దేశవ్యాప్తంగా రోజ్‌గార్ మేళాలో 51 వేల మందికి ఉద్యోగాలు
- ఇప్పటివరకు 12.5 లక్షల మందికి ఉద్యోగావకాశాలు
- 19వ రోజ్‌గార్ మేళాలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్,మే24 నీలగిరివార్త::

దేశవ్యాప్తంగా 47 ప్రాంతాల్లో జరిగిన రోజ్‌గార్ మేళాలో 51 వేల మందికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. యువత స్వయం సమృద్ధి సాధించి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. శనివారం నాడు బోయిగూడలోని రైల్ కళారంగ్‌లో జరిగిన 19వ రోజ్‌గార్ మేళాలో కేంద్ర మంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈరోజు 220 మంది కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్నారన్నారు. 2022లో దీపావళి రోజున మొదలైన రోజ్‌గార్ మేళా ద్వారా ఇప్పటి వరకు 12.5లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామని వెల్లడించారు. మిగతా 2 లో

# హరీష్ రావువి పగటి కలలు...

- అధికారంలోకి రావడం కల్ల
- ఫ్యూచర్ సిటీపై బాధ్యతారాహిత్య ప్రకటన
- అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా బిఆర్ఎస్
- మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు



# యాదగిరిగుట్టలో... సిఎం పర్యటన...

వందకోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

రూ.43.80 కోట్లతో వేదపాఠశాలకు భూమిపూజ

యాదగిరిగుట్ట,మే23 నీలగిరివార్త:

యాదగిరిగుట్టలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా రూ.100 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. శనివారం ఉదయం యాదగిరిగుట్టకు చేరుకున్న సీఎం రేవంత్ శ్రీలక్ష్మీనర్సింహ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం రూ.43.80 కోట్లతో నిర్మించనున్న వేద పాఠశాలకు రేవంత్ శంకుస్థాపన చేశారు. కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతితో కలిసి వేదపాఠశాలకు భూమిపూజ చేశారు. అనంతరం రూ.9.87 కోట్లతో కొండపై స్వామివారి నిత్య కల్యాణ మండపం నిర్మాణానికి, రూ.1.41 కోట్లతో వైకుంఠ ద్వారం నుంచి కొండపైకి వెళ్లే మెట్ల మార్గం పై కప్పు నిర్మాణానికి, రూ.1.35 కోట్లతో నిర్మించనున్న రథశాల వైపు మాడవీధులకు మెట్ల నిర్మాణానికి, రూ.43.12 కోట్లతో డార్మిటరీ హాల్స్, దీక్షాపరుల సదన్ నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ...మిగతా 2 లో...



### పశ్చిమాసియాలో సడలని

# ఉద్రిక్త పరిస్థితులు

- ఇరాన్‌పై దాడులకు అమెరికా సన్నద్ధమైనట్లుగా వార్తలు
- తమ గగన తలాన్ని మూసేస్తూ ఇరాన్ ఆదేశాలు

టెహ్రాన్,మే23 నీలగిరివార్త::

పశ్చిమాసియాలో పరిస్థితులు ఎప్పటికప్పుడు మారిపోతున్నాయి. ఓవైపు చర్చలు కొనసాగుతుండగానే.. ఇరాన్‌పై మరోసారి దాడికి దిగేందుకు అమెరికా సన్నద్ధమవుతుందంటూ వార్తలు వెలువడ్డాయి. ఈ క్రమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్ తన గగనతలాన్ని మూసివేసింది. దేశంలోని పశ్చిమ ప్రాంతం వైపున్న గగనతలాన్ని మూసివేస్తున్నట్లు ఇరాన్ పౌర విమానయాన సంస్థ విమానయాన సిబ్బందికి నోటమ్ జారీ చేసింది. ఈనెల 25 వరకు అన్ని విమానాల రాకపోకలను నిలిపివేస్తున్నట్లు తెలిపింది. ఈ నోటమ్ జారీ చేసే సమయంలో ఖతార్ ప్రభుత్వానికి చెందిన ఓ వీఐపీ విమానం ఇరాన్ గగనతలాన్ని దాటింది. ఆ విమానం శాంతి ఒప్పందానికి సంబంధించిన చర్చల కోసం టెహ్రాన్‌కు వచ్చిన ఖతార్ ప్రతినిధి బృందానికి చెందినదిగా తెలుస్తోంది. ఇక, అమెరికా- ఇరాన్ మధ్య చర్చలు తుది దశకు చేరుకున్నాయని, ఒప్పందానికి సంబంధించిన చాలా అంశాల్లో ఇరుదేశాల మధ్య సయోధ్య కుదిరినట్లు తెలుస్తోంది. ...మిగతా 2 లో...



## ప్రధాని మోడీతో రామ్మోహన్ కుటుంబం భేటీ

- జీవితాంతం గుర్తిండి పోయే మధుర క్షణం అంటూ పోస్ట్

# భానుడి భగభగ అల్లాడుతున్న మండల ప్రజలు నిర్మానుషంగా మారిన రోడ్లు



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 23

మునగాల: భానుడు భగభగతో ఎండ వేడిమీకీ మండల ప్రజలు అల్లాడిపోతున్నారు, మండల వ్యాప్తంగా పగటివేల ఉదయం పది గంటలకే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తూ నిప్పుల కొలిమిలా మారి తీవ్రమైన ఎండ వడ గాలులతో, విరుచుక పడటంతో, జనం పగటివేల రోడ్ల మీదికి రావాలంటే జనకుతున్నారు,గత వారం రోజులుగా భానుడి ప్రతాపానికి గ్రామీణ ప్రాంత మొదలు మండల కేంద్రం వరకు ప్రధాన రహదారులపై జనసంచారం లేక నిర్మాంశంగా దర్శనమిస్తున్నాయి నిత్యం అత్యంత రద్దీగా ఉండే 65వ జాతీయ రహదారిపై సైతం తీవ్రమైన వడగాలులతో, వాహనదారులు జనసంచారం లేక ఖాళీగా కనిపిస్తుంది,



వీలైనంతవరకు ప్రజలు ఉదయం పూట తన పనులను పూర్తి చేసుకొని సాయంకాలం ఎండ ఏడూ తగ్గిన తర్వాతనే బయటకు వస్తు తమ రోజువారి కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నారు దీంతో జనసంచారం లేక వ్యాపార కేంద్రాలు వివిధ దుకాణాలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి గత మూడు రోజులుగా మునగాల మండల వ్యాప్తంగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతూ రాష్ట్రస్థాయిలో రికార్డులను నమోదు చేస్తున్నాయి,

### దేశంలో పెరుగుతున్న చిన్నారుల

# అదృశ్యం కేసులు

- చిన్నారుల అంతర్ధానంపై సుప్రీంకోర్టు ఆందోళన
- కిడ్నాప్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేయండి
- అన్ని రాష్ట్రాలకు సుప్రీం

## ధర్మాసనం కీలక ఆదేశం

న్యూఢిల్లీ,మే24 నీలగిరివార్త::

దేశవ్యాప్తంగా నానాటికీ పెరిగిపోతున్న చిన్నారుల అదృశ్యం కేసులపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుతం దేశంలో దాదాపు 47,000 మంది చిన్నారుల ఆచూకీ లభించకుండా పోయిందని, ప్రతి ఏటా ఈ బ్యాక్‌లాగ్ పెరుగుతుండటంపై తీవ్ర అసంతృప్తిని వెలిబుచ్చింది. ఈ వ్యవస్థాగత లోపాలను సరిదిద్దడానికి, అంతర్రాష్ట్ర మానవ అక్రమ రవాణా ముఠాల నెట్‌వర్క్‌ను ఛేదించడానికి సుప్రీంకోర్టు సంచలన ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ అహసానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ ఆర్. మహాదేవన్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం.. చిన్నారుల అదృశ్యం కేసులను కేవలం 'మిస్సింగ్' కేసులుగా కాకుండా, అంతర్రాష్ట్ర ముఠాల కిడ్నాప్ కోణంలోనే దర్యాప్తు చేయాలని స్పష్టం చేసింది. ...మిగతా 2 లో...

# ప్రజల ఆరోగ్యం ప్రభుత్వం బాధ్యత...

మొదటిపేజీ తరువాయి

అదే స్ఫూర్తితో, డిజిటల్ హెల్త్ రికార్డులతో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఈ కార్యక్రమానికి 'సంజీవని' అని పేరు పెట్టాం. సంపద కంటే ఆరోగ్యమే గొప్పది. అందుకే ఆరోగ్యమే మహాభాగ్యమని పెద్దలు అన్నారు' అని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రపంచస్థాయి వైద్య సేవలను ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఆగస్టు 15 నాటికి రాష్ట్రమంతటా సంజీవని పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరికీ ఒక ఏఐ డాక్టర్ ఉంటారని తెలిపారు. సంజీవని పథకం విస్తరణలో భాగంగా డబ్బు, హోదా, కార్లు ఎన్ని ఉన్నా.. అన్నింటికీ మించింది ఆరోగ్యమేనని గుర్తు చేశారు. సంజీవని పథకం కింద ఇంటి నుంచే 74 రకాల వైద్య పరీక్షలు చేయించుకునే అవకాశముందన్నారు. జిల్లాలోని 19.75 లక్షల మంది ఆరోగ్యాన్ని కాపాడేలా చర్యలు తీసుకుంటున్నామని, ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది వైద్యరంగానికి రూ.19,305 కోట్లు కేటాయించామని, 15వ ఆర్థిక సంఘం నుంచి దేశంలోనే అత్యధికంగా రూ.2,601 కోట్ల ఆరోగ్య గ్రాంట్లు సాధించామని గుర్తు చేశారు. యూనివర్సల్ హెల్త్ పాలసీ కింద ప్రతి ఒక్కరికీ రూ.2.5 లక్షల విలువైన వైద్యం, ఎన్టీఆర్ వైద్య సేవ, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.25 లక్షల వరకు ఖర్చులు భరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇవ్వడమే తమ లక్ష్యమని, ఆ దిశగా నిరంతరం పనిచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

# జగన్ కుటుంబ రాజకీయం అందరికీ తెలిసిందే...

మొదటిపేజీ తరువాయి



వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అధికారాన్ని అడ్డం పెట్టుకుని.. తన వ్యాపారానికి అడ్డుగా ఉన్న ప్రతి ఒక్కరినీ హతమార్చారని జగన్‌పై మంత్రి ఆరోపణలు గుప్పించారు. పరిటాల రవితో సహా ఎంతోమందిని హత్య చేశారన్నారు. అమరనాథ్ గౌడ్, సుధాకర్, డ్రైవర్ సుబ్రహ్మణ్యం విషయంలో ఏమైందో అందరికీ తెలుసన్నారు. 'తల్లిని తరిమేశాడు.. చెల్లిని ఆస్తి కోసం తరిమేశాడు.. అతని వ్యక్తిత్వం అలాంటిది' అంటూ వ్యాఖ్యానించారు. బాబాయ్ హత్య కేసుపై సీబీఐ వచ్చి ఎంక్వైరీ చేస్తుంటే.. తన పార్టీ ఎంపీని కాపాడేందుకు సీబీఐ అధికారులపైనే దాడి చేసి తరిమేశారని మండిపడ్డారు. వైఎస్ సునీత ఆవేదన కనిపించటం లేదా అని మంత్రి ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా చేసిన ఐదేళ్లలో బాబాయ్‌ను హత్య చేసిన వ్యక్తిని కనుక్కోలేకపోయారా అని నిలదీశారు. తప్పుదోవ పట్టిద్దామనుకుంటే నమ్మే స్థితిలో ఏపీ ప్రజలు లేరన్నారు. ఇప్పుడు ఆ 11 సీట్లు కూడా వచ్చే పరిస్థితి లేదని అన్నారు. 'ఈరోజు రాష్ట్రం సుభిక్షంగా ఉంది. పెట్టుబడులు భారీగా వస్తున్నాయి. యువత హ్యాపీగా ఉంది. ఉద్యోగాలు వస్తున్నాయి. అభివృద్ధి, సంక్షేమం జరుగుతోందన్న ఆనందంలో ప్రజలు ఉన్నారు' అని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.

# దేశంలో పెరుగుతున్న చిన్నారుల అదృశ్యం కేసులు

మొదటిపేజీ తరువాయి

పోలీసుల వద్ద ఉన్న క్రిమినల్ ట్రాకింగ్ డేటాబేస్, చైల్డ్ వెల్ఫేర్ అథారిటీల వద్ద ఉన్న 'విశాల్ వాసిల్య' డేటాబేస్ మధ్య సమన్వయం లేకపోవడాన్ని కోర్టు తప్పుపట్టింది. ఈ క్రమంలో సుప్రీంకోర్టు ఐదు కీలక ఆదేశాలను జారీ చేసింది. దేశంలోని వివిధ సంస్థలు నిర్వహిస్తున్న చిన్నారుల డేటాబేస్‌లన్నింటినీ అనుసంధానం చేయాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖను కోర్టు ఆదేశించింది. దీనివల్ల పోలీస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు , జిల్లా బాలల రక్షణ విభాగాలు చైల్డ్ కేర్ హోమ్‌ల మధ్య సమాచారం రియల్ టైమ్‌లో షేర్ అవుతుంది. చాలా జిల్లాల్లో మానవ అక్రమ రవాణా నిరోధక విభాగాలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని కోర్టు ఆగ్రహం లను తగిన అధికారాలు, మౌలిక సదుపాయాలతో 4 వారాల్లోగా పూర్తిగా అందుబాటులోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఏదైనా చైల్డ్ మిస్సింగ్ కేసు నమోదైన వెంటనే.. అధికారులు ప్రాథమికంగా దానిని కిడ్నాప్ లేదా అపహరణగా భావించి దర్యాప్తు ప్రారంభించాలి. దీనివల్ల ప్రొసీజర్ ఆలస్యం కాకుండా దర్యాప్తులో సీరియస్‌నెస్ వస్తుందని కోర్టు పేర్కొంది. ఒకవేళ ఆ కేసులో హ్యూమన్ ట్రాఫికింగ్ అనుమానాలు ఉంటే.. నిబంధనల ప్రకారం 4 నెలలు వేచి చూడకుండా వెంటనే కేసును బదిలీ చేయాలని స్పష్టం చేసింది. రక్షించిన లేదా రికవరీ చేసిన చిన్నారులను సాధారణంగా 24 గంటల్లోగా వారి కుటుంబాలకు అప్పగించాలి. ఒకవేళ ఆ నిర్దిష్ట చైల్డ్ ట్రాఫికింగ్ లేదా దోపిడీ వెనుక కుటుంబ సభ్యుల ప్రమేయం ఉన్నట్లు అనుమానం వస్తే తప్ప, మిగిలిన సమయాల్లో తక్షణమే తల్లిదండ్రుల వద్దకు చేర్చాలి. కుటుంబ సభ్యులపై అనుమానం ఉంటే ఆ బాధ్యతను చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు చూసుకోవాలి. రక్షించిన ప్రతి బిడ్డకు ఒకే గుర్తింపు ఉండేలా చూసుకోవడం, భవిష్యత్తులో వారి ఆచూకీని సులభంగా పర్యవేక్షించడం కోసం అవసరమైన అధికారిక రిజిస్ట్రేషన్, వెరిఫికేషన్ ప్రక్రియలను వేగవంతం చేయాలని డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్లను కోర్టు ఆదేశించింది. తద్వారా ఐడెంటిటీ డూప్లికేషన్‌ను నిరోధించవచ్చని పేర్కొంది .2011 సెప్టెంబరులో చెన్నైలోని విరుగంబాక్కం పరిధిలో 'కవిత' అనే చిన్నారి అదృశ్యమైంది. స్థానిక పోలీసులు, సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ దర్యాప్తు చేసినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులు ఈ కేసును ఆచూకీ లభించనిది గా పేర్కొంటూ క్లోజర్ రిపోర్ట్ ఇచ్చారు. దీనిపై తండ్రి జి. గణేశ్ దాఖలు చేసిన పిటిషన్‌ను 2025 మార్చిలో మద్రాస్ హైకోర్టు తిరస్కరించింది. చిన్నారి 2011 లో మిస్ అయింది కావున, 2013 లో వచ్చిన హోం శాఖ యాంటీ-ట్రాఫికింగ్ గైడ్‌లైన్స్ దీనికి వర్తించవని హైకోర్టు పేర్కొంది. ఈ తీర్పును సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. 'చిన్నారి ఆచూకీ లభించనంత కాలం, చైల్డ్ ప్రొటెక్షన్ గైడ్‌లైన్స్, యాంటీ-ట్రాఫికింగ్ ప్రొటోకాల్స్ అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుంది' అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ కేసును సుమోటోగా స్వీకరించి, దేశవ్యాప్తంగా ఉన్న మిస్సింగ్ చిన్నారుల సమస్యపై ఈ సమగ్ర ఆదేశాలు జారీ చేసింది. ఇక, ఈ కేసు తదుపరి విచారణ ఆగస్టుకు వాయిదా వేసింది. ఆ సమయంలోగా అన్ని రాష్ట్రాలు, అధికారులు దీనిపై నివేదిక సమర్పించాల్సి ఉంటుంది.

# తెలంగాణ ఎండల తీవ్రతపై ప్రభుత్వం అలర్ట్

మొదటిపేజీ తరువాయి

సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో నష్టపరిహారం ఇస్తున్నామని స్పష్టం చేశారు. వచ్చే మూడు రోజులు మరింత తీవ్రంగా హీట్ వేవ్ ఉండనుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని మార్గనిర్దేశర చేశారు. ప్రజల ప్రాణ రక్షణెళి తమ ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని తెలిపారు. వడగాల్పులతో ఒక్క ప్రాణం కూడా కోల్పోకూడదని చెప్పుకొచ్చారు. ఎండ తీవ్రతపై ప్రజలకు గంట గంటకు హెచ్చరికలు జారీ చేశామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు ప్రజలు బయటకు రావొద్దని సూచించారు. వృద్ధులు, గర్భిణులు, చిన్నారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. వ్యవసాయ, భవన నిర్మాణ కార్మికులు ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టాలని నిర్దేశిరచారు. హీట్‌వేవ్‌పై గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఎండదెబ్బకు గురైన వ్యక్తులకు ఆయా ఆస్పత్రులు అత్యవసర చికిత్స అందించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఇదిలావుంటే తెలంగాణలో భానుడి భగభగలు తీవ్రరూపం దాల్చాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతుండగా, 18కు పైగా జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 46 డిగ్రీల సెల్సియస్‌ను దాటాయి. పరిస్థితి తీవ్రంగా మారడంతో అధికారులు 18 జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. హైదరాబాద్ లోనూ ఉష్ణోగ్రతలు భారీగా పెరిగి 43 డిగ్రీల కుపైగా నమోదయ్యాయి. రాష్ట్రంలోని ఉత్తర, తూర్పు జిల్లాలు తీవ్ర వడగాలుల ప్రభావానికి గురవుతున్నాయి. వడదెబ్బ ప్రభావం ఆందోళనకరంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా వడదెబ్బ కారణంగా 34 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో ప్రజలు అత్యవసరం అయితే తప్ప మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా అలసటగా ఉంటుంది, గాలిలో తేమ ఎక్కువగా ఉండటం, వేడిగా ఉన్నప్పుడు ఎక్కువగా అలసిపోయినట్లు అనిపిస్తుంది. కండరాల నొప్పి ఉంటుంది. హీట్ ఇంజురీలో శరీర భాగాలు దెబ్బతినే అవకాశం ఉంది. కిడ్నీ, గుండె సమస్యలు వచ్చే అవకాశం ఉంది. హీట్ స్ట్రోక్ తీవ్రమైన సమస్య.. దీనిలో శరీర భాగాలు తీవ్రంగా దెబ్బతింటాయి. దీని కారణంగా మెదడు పనితీరు దెబ్బతింటుంది. స్ట్రోక్ సంభవించవచ్చు. దీన్ని నిర్లక్ష్యం చేస్తే.. కోమాలోకి వెళ్లే ప్రమాదం ఉంది. ఈ వడదెబ్బ నుంచి తప్పించుకోవాలంటే.. శరీరాన్ని ఎప్పుడూ హైడ్రేట్‌గా ఉంచుకోవాలి. ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి. మధ్యాహ్నం పూట బయటకు వెళ్లకపోవడం మంచిది. షుగర్, బీపీ పేషెంట్లు మెడికేషన్ సక్రమంగా తీసుకోవాలి. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 వరకు బయట తిరగకపోవడమే మంచిది. అత్యవసర పరిస్థితిలో వెళ్లాల్సి వస్తే.. తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ముదురు రంగు దుస్తులు కాకుండా తేలికపాటి లేత రంగు దుస్తులను ధరించాలి. ఆల్కాహాల్ శరీరంలోని నీటి శాతాన్ని తగ్గిస్తాయి. ఎండాకాలంలో మద్యానికి దూరంగా ఉండటం మంచిది. ఓఆర్ఎస్, కొబ్బరి నీళ్లు, ఉప్పు కలిపిన నిమ్మరసం లాంటివి శరీరం కోల్పోయిన లవణాలను తిరిగి భర్తీ చేస్తాయి. దోసకాయలు, పుచ్చకాయలు, దానిమ్మ, బత్తాయి లాంటి పండ్లు తీసుకోవాలి. వేసవిలో తేలికపాటి వ్యాయామాలు ఉదయం 8 గంటల్లోపే ముగించాలి. వడదెబ్బ లక్షణాలు కనిపించగానే చికిత్స అందించాలి. లేదంటే శరీరం పూర్తిగా నిర్జలీకరణం చెంది.. బీపీ, పల్స్ పడిపోయి కొన్నిసార్లు ప్రాణాలు పోవచ్చు.

# ప్రధాని మోడీతో రామ్మోహన్ కుటుంబం భేటీ

మొదటిపేజీ తరువాయి న్యూఢిల్లీ,మే24నీలగిరి వార్త

కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శనివారం కుటుంబంతో కలిసి ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి తల్లి ప్రధాన మంత్రికి మొక్కను బహుకరించారు. కుటుంబంతో కలిసి ప్రధాని మోదీని కలవటంపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఎక్స్‌లో ఓ భావోద్వేగ పోస్ట్ పెట్టారు. ఆ పోస్టులో.. 'ఈ రోజు మా కుటుంబానికి జీవితాంతం గుర్తుండిపోయే ఓ భావోద్వేగ క్షణం. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కుటుంబ సమేతంగా కలిసే అదృష్టం కలగడం ఎంతో ఆనందంగా, గర్వంగా భావిస్తున్నాను'.. ఆయన అసాధారణ వ్యక్తిత్వం, ఆప్యాయత మా కుటుంబంలోని మూడు తరాలను ఒకేలా ఆకట్టుకుంది. ప్రజల హృదయాల్లో ఆయన ఎందుకు అపారమైన ఆదరణ పొందారో ఆ క్షణంలో మరింత స్పష్టంగా తెలిసింది. ప్రత్యేకంగా.. 'ఏక్ పేడ్ మా కే నామ్' అనే మహత్తర ఆలోచనకు ప్రేరణగా నా తల్లి ప్రధానమంత్రికి మొక్కను బహుకరించడం మా కుటుంబానికి ఎంతో మధురమైన, గర్వకారణమైన క్షణంగా నిలిచిపోతుంది. ఆయన చూపిన ప్రేమ, ఆప్యాయత, ఆశీస్సులకు మేమెప్పటికీ కృతజ్ఞులమే. మాతో గడిపిన అమూల్యమైన సమయానికి వారికి హృదయపూర్వక ధన్యవాదాలు' అని అన్నారు.

### యువత ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి

# ఎదిగాలి...

మొదటిపేజీ తరువాయి

ఇది కేవలం ఉద్యోగాల కార్యక్రమం కాదని, యువత భవిష్యత్తు కోసం మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన పెద్ద మిషన్ అని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ కంపెనీల్లో కూడా కోట్ల సంఖ్యలో ఉద్యోగాలు వస్తున్నాయని అన్నారు. స్టార్టప్స్, యూనికార్న్ వల్ల యువత ఉద్యోగాలు అడిగే స్థాయి నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి వచ్చిందని కేంద్రమంత్రి అన్నారు. రోడ్లు, ఎయిర్‌పోర్టులు, రైల్వేలు, మెట్రోలు, ఇండస్ట్రియల్ కారిడార్లు వంటి ప్రాజెక్టులతో భారీగా ఉపాధి పెరుగుతోందన్నారు. దేశంలో ప్రతి సంవత్సరం రూ.12 లక్షల కోట్ల ఇన్‌ఫ్రా పనులు జరుగుతున్నాయని వివరించారు. ప్రతి లక్ష కోట్ల పెట్టుబడికి 14 నుంచి 15 లక్షల ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. యువతను మోదీ 'వికసిత భారతానికి సూపర్ హీరోలు'గా చూస్తున్నారని అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా కోట్ల మంది యువతకు శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. గ్రామీణ యువతకు కూడా ఏఐ, ఎని వంటి ఆధునిక టెక్నాలజీని మాతృభాషలో నేర్పిస్తున్నామని తెలిపారు. భారత యువత ప్రపంచస్థాయిలో రాణిస్తోందని కిషన్ రెడ్డి అన్నారు. సెమీకండక్టర్లు, స్పేస్, డ్రోన్ టెక్నాలజీలో భారత్ ముందుకు వెళ్తోందన్నారు. చంద్రుడి దక్షిణ ధృవానికి ముందుగా చేరిన దేశం భారత్ అని చెప్పుకొచ్చారు. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో స్వదేశీ డ్రోన్లు శత్రు క్షిపణులను అడ్డుకున్నాయని అన్నారు. 2047 నాటికి వికసిత భారత్ లక్ష్య సాధనలో యువత పాత్ర కీలకమన్నారు. యూనివర్సిటీలు, కాలేజీలు, పీఎం-శ్రీ స్కూల్స్ సంఖ్య పెంచామని తెలిపారు. భారత్ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని అన్నారు. 2014కు ముందు వందల స్టార్టప్స్ మాత్రమే ఉండగా, ఇప్పుడు 1.2 లక్షలకు పైగా ఉన్నాయన్నారు. మైనింగ్, బొగ్గు రంగాల్లో కూడా మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని యువతకు సూచించారు. మైనింగ్, ఇంజనీరింగ్ వంటి కోర్సులపై యువత దృష్టి సారించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సూచనలు చేశారు.

# బీఆర్ఎస్‌కు ఫ్యూచర్ లేదు..

మొదటిపేజీ తరువాయి

కేసీఆర్ హయాంలోని పదేళ్లలో ఒక్క మెట్రోస్టేషన్ కూడా ఎందుకు పూర్తిచేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏకంగా కొత్త నగరాన్ని నిర్మిస్తోందని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. కేసీఆర్ కుటుంబం ఫాంహౌస్‌లు కట్టుకుందని.. కానీ తాము రాష్ట్ర భవిష్యత్తు కోసం ఫ్యూచర్ సిటీ కడుతున్నామని ఉద్ఘాటించారు. మూసీప్రక్షాళన, లగచర్ల ఇండస్ట్రీస్‌కు బీఆర్ఎస్ నేతలు అడ్డుపడ్డారని ఆగ్రహించారు. యువతకు ఉద్యోగాలు కల్పించే ప్రయత్నాలను కుట్రలతో అడ్డుకున్నారని ÷ర్ అయ్యారు. వచ్చే ఎన్నికల్లోనూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. దేశం గర్వించే విధంగా తాము ఫ్యూచర్ సిటీని నిర్మిస్తామని స్పష్టం చేశారు. హరీశ్‌రావు రాజకీయ భవిష్యత్తు ఖతం చేయాలని బీఆర్ఎస్ నేతలే చూస్తున్నారని సెటైర్లు గుప్పించారు.

### ధాన్యం కొనుగోళ్లలో

# పూర్తి నిర్లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

నిజామాబాద్‌కు వస్తే రైతులు పడుతున్న అగచాట్లను చూపిస్తానని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో చనిపోయిన రైతులు పది మందిపైనే ఉన్నారని, కానీ ఒక్కరూ చనిపోలేదని మంత్రి అనడం సిగ్గుచేటని నిప్పులు చెరిగారు. 'పంటలు కొనకపోవడంతో గగ్గోలు పెడుతూ రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలు కూడా రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నా కనిపించడం లేదా అని ప్రశ్నించారు. రైతులు ప్రాణాలు కోల్పోయినా నిస్సిగ్గుగా అబద్దాలు చెప్తున్నారని విరుచుకుపడ్డారు. అవసరమైతే ప్రభుత్వానికి రైతుల మరణాల వివరాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. మండుటెండల్లో రైతులు పంటలు అమ్ము కొనేందుకు పడిగాపులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. జిల్లాల్లోవివరాలు సేకరించాకనే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నానని స్పష్టంచేశారు. పంట కొనుగోలు సంక్షోభం, అన్నదాతలు ఎదుర్కొంటున్న విపత్కర పరిస్థితులను తెలుసుకుని మాట్లాడాలన్నారు. పంట కొనుగోలు సంక్షోభంపై చర్చించాలని, చర్యలకు ఆదేశించాలని అన్నారు.

# సెంట్రింగ్ కార్మికుల సమ్మెకు మద్దతు

మొదటిపేజీ తరువాయి

సెంట్రింగ్ కార్మికులకు తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. శనివారం ఇందిరాపార్క్ వద్ద జరుగుతున్న గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ గుత్తేదారుల అసోసియేషన్ మహాధర్నాకు కవిత మద్దతు ప్రకటించారు. ఈ ధర్నాకు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, జనసేన రాష్ట్ర నాయకులు ప్రేమ్ కుమార్ మద్దతు ఇచ్చారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు. రెండు రోజుల్లో సెంట్రింగ్ కార్మికుల నాయకులతో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించాలని కవిత డిమాండ్ చేశారు. వారి సమస్యలు పరిష్కరించకపోతే రెండు రోజుల తర్వాత తానే స్వయంగా ధర్నాలో కూర్చుంటానని స్పష్టం చేశారు. సెంట్రింగ్ కార్మికుల డిమాండ్లు గొంతెమ్మ కోరికలు కావని.. న్యాయమైనవేనని చెప్పుకొచ్చారు. తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వస్తే సెంట్రింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని మాటిచ్చారు. రాష్ట్రంలో తమ పార్టీ అధికారంలోకి వస్తే కచ్చితంగా విద్య, వైద్యం అందిస్తామని కవిత స్పష్టం చేశారు.

### పశ్చిమాసియాలో సడలని

# ఉద్రిక్త పరిస్థితులు

మొదటిపేజీ తరువాయి

దీంతో ఏ క్షణమైనా ఒప్పంద ప్రకటన వెలువడే అవకాశముంది. అదే సమయంలో ఈ దౌత్య ప్రయత్నాలు చివరి నిమిషంలో విఫలమైతే.. టెహ్రాన్‌పై మళ్లీ దాడులు చేసే విషయాన్ని అధ్యక్షుడు ట్రంప్ తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో ఇరాన్ కూడా తన గగనతలాన్ని మూసివేయడంతో.. పశ్చిమాసియాలో ఏ క్షణాన ఏం జరుగుతుందోననే భయాందోళనలు నెలకొన్నాయి. అమెరికా మరోసారి దాడులకు సిద్ధం అవుతోందన్న వార్తల నేపథ్యంలో ఇరాన్ ఇలా అప్రమత్తమైంది. ఈ పరిణామంతో గల్ఫ్‌లో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ఈ వారాంతాన్ని న్యూజెర్సీలో గడపాల్సిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చివరి నిమిషంలో తన ప్లాన్స్‌ను ఈ వారాంతంలో మెమోరియల్ డే వేడుకల్లో పాల్గొనాల్సిన అమెరికా నిఘా సంస్థల సీనియర్ అధికారులు కూడా తమ ప్రణాళికలను రద్దు చేసుకుని వాషింగ్టన్‌కు తిరిగొచ్చేశారు. రాబోయే 24 గంటల్లో దౌత్యపరమైన పురోగతి లేని పక్షంలో దాడులు మొదలుపెట్టేందుకు ట్రంప్ కూడా సుముఖంగానే ఉన్నట్టు స్థానిక మీడియాలో కథనాలు వెలువడ్డాయి. పరిస్థితులు అంతకంతకూ ఉద్రిక్తంగా మారుతున్నా తెరవెనుక దౌత్యమార్గాల్లో ప్రయత్నాలు ముమ్మర స్థాయిలో జరుగుతున్నట్టు కూడా తెలుస్తోంది. చర్చల్లో కొంత పురోగతి కనిపించిందని విశ్వసనీయ వర్గాలు చెప్పినట్టు తస్నిమ్ వార్తా సంస్థ పేర్కొంది.

# దేవరకొండ పిఎంశ్రీ జిల్లా పరిషత్ (బాలుర) ఉన్నత పాఠశాలలో ఘనంగా వేసవి శిబిరం (సమ్మర్ క్యాంప్)





దేవరకొండ నీలగిరి వార్త

**మే 25 వరకు కొనసాగనున్న శిక్షణా తరగతులు**

**విద్యార్థులకు ఉచితంగా పౌష్టికాహారం అల్పాహారం పంపిణీ**

**అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్న ప్రధానోపాధ్యాయులు చేరిపల్లి శ్రీనివాసులు**

తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీసేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ పాఠశాలల సమ్మర్ క్యాంప్ కార్యక్రమం దేవరకొండ పట్టణంలోని పిఎంశ్రీ జిల్లా పరిషత్ (బాలుర) ఉన్నత పాఠశాలలో ఉత్సాహంగా కొనసాగుతోంది. మండల విద్యాధికారి (ఎంఈఓ ) శ్రీయుత ఎం. మాత్రూ నాయక్ గారి పర్యవేక్షణలో ఈ ప్రత్యేక వేసవి శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ చేరిపల్లి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరానికి సంబంధించిన ముఖ్య వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

క్యాంప్ కాలపరిమితి: ఈ నెల 11.05.2026 నుండి 25.05.2026 వరకు (మొత్తం 15 రోజుల పాటు) ఈ శిబిరం నిర్వహించబడుతుంది. సమయం: ప్రతిరోజు ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు శిక్షణా తరగతులు జరుగుతాయి. అర్హత: 5వ తరగతి పూర్తి చేసి, ప్రస్తుతం 6వ తరగతి నుండి 9వ తరగతి లో చేరబోయే విద్యార్థులందరూ ఈ శిక్షణకు అర్హులు.

నేర్పించే నైపుణ్యాలు కార్యక్రమాలు :విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా, వారిలో దాగి ఉన్న ఇతర సృజనాత్మక నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా ఈ క్రింది అంశాలలో నిపుణులతో శిక్షణ ఇప్పిస్తున్నారు. చిత్రలేఖనం , ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ సంగీతం మరియు నృత్యం విద్యార్థులకు ఉల్లాసాన్నిచ్చే ఆటలు, పాటలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత కోసం యోగాఈ వేసవి శిక్షణ శిబిరానికి హాజరయ్యే విద్యార్థులందరికీ ప్రభుత్వం తరపున ప్రతిరోజు ఉచితంగా పౌష్టికాహారం (స్నాక్స్) అందజేయడం జరుగుతుంది.

కావున, దేవరకొండ పరిసర ప్రాంతాల విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ పిల్లలను ఈ క్యాంప్‌నకు పంపించి సమ్మర్ క్యాంపును విజయవంతం చేయవలసిందిగా ప్రధానోపాధ్యాయులు చేరిపల్లి శ్రీనివాసులు కోరారు.

# భర్తను హత్య చేసి రోడ్డు ప్రమాదంగా చిత్రించిన భార్య

**చందంపేట పోలీసుల చాకచక్యం ముగ్గురు నిందితుల అరెస్ట్**

దేవరకొండ నీలగిరి వార్త

మద్యం తాగించి, ముక్కు, నోరు మూసి హత్య చేసి.. ఆపై రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు ప్రయత్నించిన ముగ్గురు నిందితులను చందంపేట పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. సాంకేతిక ఆధారాలతో నిరూపించి ఈ మిస్టరీని ఛేదించారు.

**ఘటన నేపథ్యం:**

మే 19న చందంపేట మండలం బిల్డింగ్ తండాకు చెందిన రమావత్ నర్సింహ (51) తెల్దావరపల్లి రహదారి పక్కన మోటార్ సైకిల్‌తో సహా శవమై కనిపించాడు. ప్రాథమికంగా ఇది రోడ్డు ప్రమాదంగా భావించినప్పటికీ, మృతుడి కుమారుడు రమావత్ రాజు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన ఎస్ఐ లోకేష్ పలు కోణాల్లో దర్యాప్తు చేపట్టారు.

**కుట్రను ఛేదించిన పోలీసులు:**

మృతుడి రెండో భార్య రమావత్ జ్యోతి ప్రవర్తనపై అనుమానం రావడంతో, మే 22న డిండి సీఐ బీసన్న రంగంలోకి దిగి ఆమెను విచారించారు. పోలీసుల శైలి విచారణలో అసలు నిజం బయటపడింది. జ్యోతి తన ప్రియుడు నేనావత్ రాజు, మరియు తన అక్క రమావత్ లక్ష్మితో కలిసి ముందస్తు పథకం ప్రకారం ఈ హత్యకు పాల్పడినట్లు అంగీకరించింది.

**హత్య జరిగింది ఇలా.. దొంగతనం డ్రామా!**

మద్యం తాగించి హత్య: నిందితులు ముగ్గురూ కలిసి నర్సింహను కోరుట్ల శివారుకు తీసుకెళ్లి, మద్యం తాగించి, ఆపై ముక్కు, నోరు మూసి ఊపిరాడకుండా చేసి చంపేశారు. ప్రమాదంగా సృష్టి: అనంతరం శవాన్ని మోటార్ సైకిల్ పక్కన పడేసి రోడ్డు ప్రమాదంలా సీన్ క్రియేట్ చేశారు.

పాత కేసుల ఆధారంగా తప్పుదోవ: మృతుడిపై గతంలో దేవరకొండలో ఉన్న దొంగతనం కేసులను ఆసరాగా చేసుకుని, ఘటన స్థలంలో ఒక ట్రాక్టర్ బ్యాటరీ, పానర్ ఉంచారు. నర్సింహ దొంగతనానికి వెళ్లి వస్తూ ప్రమాదానికి గురయ్యాడని నమ్మించేందుకు ఈ డ్రామా ఆడారు.

**అరెస్ట్ అయిన నిందితుల వివరాలు:**

రమావత్ జ్యోతి (38) మృతుడి భార్య (బిల్డింగ్ తండా)రమావత్ లక్ష్మి (40) జ్యోతి అక్క (పద్మారాం తండా, నాగర్‌కర్నూల్ జిల్లా)నేనావత్ రాజు (40) జ్యోతి ప్రియుడు (ఎద్దుమిట్ట తండా, నాగర్‌కర్నూల్ జిల్లా)

స్వాధీనం చేసుకున్న వస్తువులు: ఒక మోటార్ సైకిల్, రెండు మొబైల్ ఫోన్లు, ట్రాక్టర్ బ్యాటరీ, పానర్, రాయల్ స్టాగ్ మద్యం సీసా, మరియు ఎల్ఐసీ ఇన్సూరెన్స్ బాండ్.



**పోలీస్ బృందానికి అభినందనలు:**

దేవరకొండ డీఎస్పీ శ్రీనివాసరావు పర్యవేక్షణలో కేసును వేగంగా ఛేదించిన డిండి సీఐ బీసన్న, చందంపేట ఎస్ఐ లోకేష్, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, పీసీలు లచ్చు, నరసింహ, హెచ్‌జీలు యాదయ్య, రాందాస్ లతో కూడిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# హంతకులను పట్టుకోవడానికి 5 ప్రత్యేక పోలీసు బృందాలు ఏర్పాటు

**హంతకులకు త్వరితగతిన కఠిన శిక్షలు పడేలా కృషి చేస్తాం.**

**పిడి యాక్ట్ పెట్టి జైలుకు పంపిస్తాం, బెయిల్ లభించకుండా చేస్తాం.**

**సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్.**

నీలగిరి వార్త, సూర్యాపేట

హత్యకు గురైన ఏర్కారం గ్రామానికి చెందిన మధు మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురి నందు ఎస్పి నరసింహ ఐపిఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పి నరసింహ ఐపిఎస్ మృతుని బంధువులతో మాట్లాడారు. హంతకులను త్వరగా పట్టుకుంటామని, కేసును అన్ని కోణాల్లో పటిష్టంగా దర్యాప్తు చేసి నిందితులకు కఠిన శిక్షలు పడేలా పోలీసు శాఖ కృషి చేస్తుందని బంధువులకు ఎస్పి హామీ ఇచ్చారు. అంతరం మీడియాతో మాట్లాడుతూ సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి ఏర్కారం గ్రామ శివారులో రోడ్డు పక్కన కల్వర్టు క్రింద గోనె బస్తాలో శవం ఉన్నదన్న సమాచారం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకునే మృతదేహాన్ని బయటికి తీశారు. గోనె సంచిలో దొరికిన మృతి దేహం ఎర్కారం గ్రామానికి చెందిన చింతలపాటి మధు గా గుర్తించి బంధువులను పిలిపించి నిర్ధారించినట్లు ఎస్పి నరసింహ తెలిపినారు. కాగా చింతలపాటి మధు శుక్రవారం రోజున ఉదయం 11 గంటలకు ఇంట్లో నుండి వెళ్ళాడని ఆచూకీ తెలియడం లేదని సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ నందు అతని భార్య ఫిర్యాదు చేసింది. మొదటగా ఈ ఫిర్యాదు పై మిస్సింగ్ కేస్ నమోదు చేసి, హత్య కేసుగా మార్పు చేయడం జరిగింది. ఈ కేసును సూర్యాపేట పట్టణ ఇన్స్‌పెక్టర్ దర్యాప్తు చేస్తున్నారు, డి.ఎస్.పి ప్రసన్నకుమార్ పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. నిందితులను పట్టుకోవడం కోసం 5 ప్రత్యేక పోలీస్ బృందాలు ఏర్పాటు చేశాం, నిందితులను పట్టుకుని కఠిన శిక్షలు పడేలా త్వరితగతిన దర్యాప్తు చేస్తాం అన్నారు. నిందితులపై పీడి యాక్ట్ పెట్టి బెయిల్ దొరకకుండా జైలులోనే ఉండేలా కృషి చేస్తామని అన్నారు. సంఘటనపై టెక్నికల్ ఆధారాలు సాక్షుల ఆధారాలు బలంగా నమోదు చేస్తామని అన్నారు. చట్ట వుల్లంఘన చర్యలకు పాల్పడుతూ భౌతిక దాడులు చేస్తూ హత్యలకు పాల్పడితే చట్టపరంగా కఠిన శిక్షలు అమలైతాయని పోలీసు అత్యంత వేగంగా కేసులు దర్యాప్తు చేస్తుందని తెలిపారు. జిల్లా పరిధిలో గతంలో జరిగిన హత్య కేసులలో నిందితులకు శిక్ష పడిన విషయాన్ని గుర్తు చేశారు. కేసు పట్టిష్టంగా దర్యాప్తు చేస్తున్నామని నిందితులను త్వరగా పట్టుకుని వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. అనంతరం మృతదేహం లభించిన సంఘటన స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు.



## జడ్పీహెచ్ఎస్ కొండమల్లేపల్లి వొకేషనల్ ట్రైనర్ కె. అశోక్ కుమార్‌కు జాతీయ స్థాయి ప్రతిష్టాత్మక అవార్డు

దేవరకొండ నీలగిరి వార్త

నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల కీర్తి ప్రతిష్టలు జాతీయ స్థాయికి చేరాయి. పాఠశాలలో వొకేషనల్ ట్రైనర్‌గా విధులు నిర్వహిస్తున్న కె. అశోక్ కుమార్ దేశవ్యాప్తంగా నిర్వహించిన ప్రతిష్టాత్మక 5వ భారత్ స్మార్ట్ కంక్లేవ్ లో "అత్యుత్తమ ప్రతిభ పురస్కారం 2025-2026" అవార్డును అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రం తరపున ఈ అత్యుత్తమ అవార్డుకు ఆయన ఎంపిక కావడం పాఠశాలకే కాకుండా, యావత్ నల్లగొండ జిల్లాకే గర్వకారణంగా నిలిచింది.

ప్రస్తుత ఆధునిక కాలానికి అనుగుణంగా విద్యార్థులకు కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా, భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడే సాంకేతిక విద్యను అందించడంలో అశోక్ కుమార్ విశేష కృషి చేస్తున్నారు. పాఠశాల విద్యార్థులకు రోబో టెక్నాలజీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), స్కిల్ ఎడ్యుకేషన్ ఢ ఇన్నోవేషన్ వంటి సరికొత్త సబ్జెక్టులపై ప్రత్యేక శిక్షణ ఇస్తూ, వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీస్తూ ఉన్నతమైన భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను అంతర్జాతీయ స్థాయి సాంకేతికత వైపు నడిపిస్తున్న ఆయన సేవలు ఎంతో అభినందనీయమైనవి. ఈ ఘన విజయం సాధించిన సందర్భంగా ఐసెట్ స్టేట్ వొకేషనల్ కోఆర్డినేటర్ బి. సాంబశివరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. నాగేశ్వరరావు , మరియు ఉపాధ్యాయ బృందం కె.అశోక్ కుమార్ ని ఘనంగా సత్కరించి, హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో ఆయన మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను మరింత తీర్చిదిద్దాలని వారు ఆకాంక్షించారు.




## వే టు న్యూస్ 10 వసంతాల వేడుక: దేవరకొండ రిపోర్టర్ బత్తుల సురేష్‌కు ఘన సన్మానం

దేవరకొండ నీలగిరి వార్త

ప్రముఖ డిజిటల్ మీడియా ప్లాట్ ఫామ్ న్యూస్ యాప్ 'వే టు న్యూస్ విజయవంతంగా 10 వసంతాలు పూర్తి చేసుకున్న (దశాబ్ది ఉత్సవాల) శుభ సందర్భాన్ని పురస్కరించుకొని, దేవరకొండ పట్టణానికి చెందిన వే టు న్యూస్ ప్రతినిధి బత్తుల సురేష్‌కు సంస్థ తరపున ప్రత్యేక గుర్తింపు లభించింది. క్షేత్రస్థాయిలో వార్తలను ప్రజలకు చేరవేయడంలో ఆయన అందిస్తున్న విశేష సేవలను గుర్తిస్తూ వే టు న్యూస్ యాజమాన్యం ఆయనకు ప్రత్యేక ప్రశంసా పత్రాన్ని (మెమెంటో), అధికారిక లోగోను అందజేసి అభినందించింది.

?ఈ సంతోషకరమైన సందర్భాన్ని పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని జర్నలిస్టు సోదరులందరూ ఏకమై బత్తుల సురేష్‌ను ఘనంగా సన్మానించారు. ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. డిజిటల్ మీడియా రంగంలో వే టు న్యూస్ 10 ఏళ్లు పూర్తి చేసుకోవడం హర్షణీయమని, స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తెస్తూ బత్తుల సురేష్ నియోజకవర్గంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారని ఈ సందర్భంగా జర్నలిస్టులు కొనియాడారు.?ఈ కార్యక్రమంలో శ్రీపతిరావు, మునిని అంజన్ ఎన్ టీవీ శ్రీను, హతి రామ్, గాజుల అజయ్ నమస్తే తెలంగాణ శ్రీను, ఫయాజ్, రమావత్ సుభాష్, రాంబాబు, మహేష్, తదితరులు పాల్గొని సురేష్‌కు అభినందనలు తెలిపారు.



## మండే ఎండలకు చల్లని మజ్జిగ పంపిణీ

**కొత్త బస్టాండ్ ఫ్లైఓవర్ వద్ద సేవా కార్యక్రమం**

నీలగిరి వార్త, సూర్యాపేట

పట్టణంలోని కొత్త బస్టాండ్ ఫ్లైఓవర్ వద్ద శనివారం జర్నలిస్టు కొండ్లె కృష్ణయ్య గుప్త తన అమ్మ జ్ఞాపకార్థం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుధా బ్యాంక్ వైస్ చైర్మన్ కక్కిరేణి చంద్రశేఖర్ హాజరై బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచకొండ శ్రీనివాస్, టీవీఎస్ షోరూం యజమాని కర్నాటి నాగేశ్వరరావు,జూలకంటి నాగరాజు, శ్రీరంగం రాము, యామా సంతోష్ తదితరులు పాల్గొన్నారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు చల్లని మజ్జిగ పంపిణీ చేయడం ఆనందంగా ఉందని నిర్వాహకులు కొండ్లె కృష్ణయ్య గుప్త తెలిపారు. కార్యక్రమానికి హాజరైన అతిథులకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



# మడమడక, శాఖవెల్లి గ్రామాల్లో గాలివాన బీభత్సం





## భారీగా విరిగిన విద్యుత్ స్తంభాలు, కూలిన ఇళ్లు

**దేవరకొండ నీలగిరి వార్త**

శనివారం కురిసిన భారీ గాలివాన మడమడక మరియు శాఖవెల్లి గ్రామాల్లో తీవ్ర బీభత్సం సృష్టించింది. ఈ అకాల వర్షానికి ఈ ప్రాంతాల్లో భారీ నష్టం వాటిల్లింది.

**మడమడక గ్రామంలో తీవ్ర నష్టం:**

మడమడక గ్రామంలో వీచిన బలమైన ఈదురు గాలులకు విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు నేలకొరిగాయి. పలు ఇళ్ల గోడలు కూలిపోగా, ఇళ్లపై ఉన్న రేకులు సైతం గాలికి ఎగిరిపోయాయి. గ్రామంలోని పెద్ద చెట్లు వేళ్లతో సహా పెకలించుకుపోయి ఇళ్లపై, రోడ్లపై పడటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గ్రామస్తులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు.

**అధికారులు, ప్రజాప్రతినిధుల పరిశీలన:**

సమాచారం అందుకున్న వెంటనే మడమడక గ్రామ సర్పంచ్ కావటి అనుష ఆంజనేయులు, ఉపసర్పంచ్ ఇస్మాయిల్, మరియు వార్డు సభ్యులు బాబా గ్రామస్తులతో కలిసి ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. నష్టపోయిన కుటుంబాలను వారు పరామర్శించి, ధైర్యం చెప్పారు.

**శాఖవెల్లిలో విద్యుత్ స్తంభన:**

అటు శాఖవెల్లి గ్రామంలో కూడా గాలివాన ప్రభావం తీవ్రంగా ఉంది. ముఖ్యంగా శాఖవెల్లి మసీదు దగ్గర ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కూలిపోవడంతో ఆ ప్రాంతమంతా చీకట్లోకి వెళ్లిపోయింది.

**యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు:**

సమాచారం అందిన వెంటనే విద్యుత్ శాఖ లైన్‌మెన్ శివ తన సిబ్బందితో కలిసి రంగంలోకి దిగారు. విరిగిపోయిన విద్యుత్ స్తంభాలను, దెబ్బతిన్న ట్రాన్స్‌ఫార్మర్లను తొలగించి, గ్రామాలకు తిరిగి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడానికి గ్రామస్తుల సహకారంతో యుద్ధప్రాతిపదికన పనులు చేపడుతున్నారు.
బాధిత కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, నష్టపరిహారం అందించి ఆదుకోవాలని గ్రామ సర్పంచ్ కావటి అనుష ఆంజనేయులు మరియు స్థానిక నాయకులు అధికారులను కోరారు.

# ప్రజలకు నమ్మకం కలిగించేలా పోలీసింగ్ ఉండాలి








## జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర, ఐపీఎస్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు భరోసా కల్పిస్తూ, ప్రజల్లో నమ్మకం కలిగించేలా పోలీసింగ్ వ్యవస్థ ఉండాలని జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర, ఐపీఎస్ అధికారులను ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం ఆయన లింగంపేట్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి క్షుణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ కి యేల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్ రావు, సీఐ రాజిరెడ్డి, ఎస్ఐ దీపక్ కుమార్ పూలమొక్కలు అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎస్పీ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, సిబ్బంది యూనిఫాం టర్నౌట్‌ను పరిశీలించారు. సిబ్బందితో సమావేశమై విధుల నిర్వహణ, క్రమశిక్షణ, ప్రజాసేవలపై పలు అంశాలను సమీక్షించారు. రికార్డుల పరిశీలన – అధికారులకు దిశా నిర్దేశం: తనిఖీల్లో భాగంగా ఎస్పీ పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్, లాకప్, మెన్ బ్యారెక్స్, టెక్నికల్ రూం, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. రికార్డుల నిర్వహణ, కేసుల దర్యాప్తు విధానం, సీజ్ చేసిన వాహనాల వివరాలు, స్టేషన్ భౌగోళిక మ్యాప్, క్రైమ్ హాట్‌స్పాట్స్ తదితర అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, దర్యాప్తులో ఉన్న కేసుల పురోగతిపై ఎస్ఐ దీపక్ కుమార్‌ను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఆన్లైన్ జజుచీూ వ్యవస్థ పనితీరును పరిశీలిస్తూ.. ప్రతి పిటిషన్‌ను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, కేసుల నమోదు, రికార్డుల నవీకరణ ఎప్పటికప్పుడు జరగాలని స్పష్టం చేశారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించాలన్నారు. బాధితులకు తక్షణ న్యాయం:స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యను క్షుణ్ణంగా తెలుసుకొని చట్టప్రకారం తక్షణ న్యాయం జరిగేలా చూడాలి. విలేజ్ పోలీసింగ్ బలోపేతం:ప్రతి విలేజ్ పోలీస్ ఆఫీసర్ తమకు కేటాయించిన గ్రామాన్ని నిరంతరం సందర్శిస్తూ, ప్రజలతో మమేకమై గ్రామస్థాయిలో ముందస్తు నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలి. నేరాల నియంత్రణ – గట్టి నిఘా:పాత నేరస్తులు, సస్పెక్ట్‌ల ప్రతి కదలికపై గట్టి నిఘా ఉంచాలి. దొంగతనాల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి. విజిబుల్ పోలీసింగ్, నిరంతర పెట్రోలింగ్‌తో శాంతిభద్రతలను మరింత బలోపేతం చేయాలి. సామాజిక రుగ్మతలపై ఉక్కుపాదం: బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, డ్రంక్ అండ్ డ్రైవ్, గంజాయి వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలి. అవగాహన సదస్సులు: మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, మాదకద్రవ్యాల నిర్మూలన, యువతలో చట్టాలపై అవగాహన పెంపొందించే కార్యక్రమాలను గ్రామాల్లో నిర్వహించాలి. రోడ్డు ప్రమాదాల నివారణ:ప్రధాన రహదారులపై ప్రమాద హాట్‌స్పాట్లను గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి. బక్రీద్‌పై ప్రత్యేక నిఘా: రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతలు పరిరక్షించడంతో పాటు, అక్రమ గోవుల రవాణాను అడ్డుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉత్తమ ప్రతిభకు పురస్కారం:లింగంపేట్ పోలీస్ స్టేషన్‌లో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన హోం గార్డ్ లక్ష్మణ్‌ను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి నగదు రివార్డు అందజేశారు. అనంతరం స్టేషన్ అధికారుల పనితీరును అభినందిస్తూ, నేరాల నియంత్రణలో మరింత సమర్థవంతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి డిఎస్పీ ఎస్. శ్రీనివాస్ రావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజారెడ్డి, లింగంపేట ఎస్‌హెచ్‌ఓ దీపక్ కుమార్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెళ్లి రోజున మహోన్నత నిర్ణయం

- మరణానంతరం నేత్ర, అవయవ దానానికి దంపతుల అంగీకారం

- సమాజానికి ఆదర్శంగా నిలిచిన కమాన్పూర్ వార్డ్ సభ్యులు మౌనిక అనిల్ దంపతులు

**కమాన్ పూర్ నీలగిరి వార్త మే 23.**

పెళ్లి రోజు వేడుకలను కేవలం ఆనందాలకు మాత్రమే పరిమితం చేయకుండా, సమాజానికి ఉపయోగపడే విధంగా జరుపుకోవాలని సంకల్పించిన 5 వార్డ్ సభ్యులు దంపతులు స్ఫూర్తిదాయక నిర్ణయం తీసుకున్నారు. కమనపూర్ గ్రామం 5 వార్డ్ మెంబెర్ మౌనిక –అనిల్ దంపతులు తమ మరణానంతరం నేత్రాలు, అవయవాలు దానం చేస్తామని ప్రకటించి పలువురి ప్రశంసలు అందుకున్నారు. ఈ రోజు వారి నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో నేత్ర, అవయవ దానానికి సంబంధించిన అంగీకార పత్రాలపై సంతకాలు చేసి సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి కి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ చేతుల మీదుగా అభినందన పత్రం అందించారు. కమన్ పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణ రెడ్డి, కార్యదర్శి నల్లవెల్లి శంకర్, కోశాధికారి డా విజయ్ కుమార్ సతీష్ చాట్ల దంపతులను శాలువాతో సత్కరించినారు . ఈ సందర్భంగా సర్పంచ్ రంగు సత్యనారాయణ గారు మాట్లాడుతూ… "మరణానంతరం కూడా పలువురికి కొత్త జీవితం అందించాలనే ఆలోచన గొప్ప మానవతా దృక్పథానికి నిదర్శనం. ఇలాంటి నిర్ణయాలు మరెందరికో ప్రేరణగా నిలుస్తాయి" అని అన్నారు. సదాశయ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి , సదాశాయ గౌరవ అధ్యక్షులు కమన్పూర్ మాట్లాడుతూ… సామాజిక సేవలోనూ ముందుండే మౌనిక దంపతులు, తమ పెళ్లి రోజున అవయవ దానం ప్రకటించడం అభినందనీయమన్నారు. సమాజ హితం కోసం ముందుకు వచ్చే ఇలాంటి కుటుంబాలు యువతకు ఆదర్శమని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బొజ్జ రాజసాగర్ జంగపల్లి సతీష్ చాట్ల గట్టయ్య జంగపల్లి చిన్న శ్రీనివాస్ దంపతుల కుమ తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యం కోసం ఎల్ ఓ సి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

**గట్టుపల్, వార్తా ప్రతినిధి, మే 23:**

గట్టుప్పల్ మండల కేంద్రానికి చెందిన పగిల్ల కలమ్మ భర్త యాదయ్య అనారోగ్యంతో హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో నిరుపేద కుటుంబానికి చెందిన వీరికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి ద్వారా రూ.2,50,000 ఎల్ఎసి మంజూరు చేయించారు. శనివారం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తన నివాసంలో మంజూరైన చెక్కును బాధితురాలు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ యూత్ లీడర్ దోర్నాల భరద్వాజ్ మాట్లాడుతూ, వెనుకబడిన ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు ఉచితంగా అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అండగా నిలుస్తారని పేర్కొన్నారు.



# సామిల్ టింబర్ డిపో ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక...

అసోసియేషన్ అధ్యక్షుడిగా చెన్నమల్లు నరసింహ చారి ఏకగ్రీవ ఎన్నిక.

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 23**

మునగాల:ది కోదాడ సామిల్ అండ్ టింబర్ డిపో ఓనర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా చెన్నమల్లు నరసింహచారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం కోదాడలోని శ్రీ వెంకటేశ్వర సామిల్, టింబర్ డిపో నందు సంఘ సీనియర్ నాయకులు గొల్లపల్లి అనిల్ అధ్యక్షతన అసోసియేషన్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.?అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా కొల్లూరి వేణు, కోశాధికారిగా గొల్లపల్లి బాలకృష్ణలతో పాటు కార్యవర్గ సభ్యులుగా పమ్మి.ఉపేందర్, కె.శంకర్, లక్ష్మణ్,భరత్ పటేల్,శివ,రంజిత్ లు ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు నరసింహచారి మాట్లాడుతూ సామిల్ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తానని, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్,సుభాని, జగదీష్, మేళ్ళచెరవు అనిల్, భాను తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరాఅనాధవృద్ధాశ్రమంలో ఘనంగాశృతిక పుట్టినరోజు వేడుకలు''అన్న వితరణ''

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 23**

మునగాల:మండలపరిధిలోని ముకుందాపురం గ్రామపంచాయతీ లో ఉన్న ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో, శనివారం కోదాడ పట్టణానికి చెందిన.రేగూరి యాదగిరి ఉ ధనలక్ష్మి దంపతుల మనవరాలు శృతిక పుట్టినరోజుసందర్భంగా ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు మానసిక వికలాంగులకు.అన్న వితరణ కార్యక్రమం చేసి తదుపరి కేక్ కట్ చేసి పండ్లు స్వీట్స్ అందజేశారు అలాగే వేసవి తాపానికి. ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు ప్రత్యేకంగా మజ్జిగ పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో. అతిథిగా పాల్గొన్న నరసింహపురం సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ, ఇలా పుట్టినరోజు వేడుకలు వృద్ధాశ్రమాలలో నిర్వహించి ఒకరోజు ఆశ్రమంలో ఉన్న నిరాధారణ గురైన వారికి అండగా నిలవడం అభినందనీయమని ప్రతి ఒక్కరు.యాదగిరి దంపతుల ను. ఆదర్శంగా తీసుకొని విలాసాలకు పోకుండా. ఇలా నిరస్రాసయులకు.తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందిస్తూ వారికి. ప్రోత్సాహాన్ని అందించటమే కాకుండా ప్రతినెల.ఒకరోజు. కేటాయించినిరంతరం అన్నదానం చేస్తానని ముందుకు రావడం,అభినందనీయమని. ఇలా ప్రతి ఒక్కరూ ఆలోచన చేసి వారి వారి కుటుంబాలలో జరిగే వివిధ కార్యక్రమాల సందర్భంగా ఆశ్రమంలో ఉన్న అనాధలకు అండగా నిలవాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు. శృతిక తల్లిదండ్రులు మనోజ్ కుమార్ కళ్యాణి . ప్రొద్దుటూరు రమేష్ గిరిజారాణి దంపతులు.దారం సౌమ్య. మరియు వారి మిత్ర బృందం బాదె జనార్ధన్, ఎలమంచిలి శ్రీనివాసరావు, విజయలక్ష్మి, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ. అల్లి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



# యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫ్రీ మెగా మెడికల్ క్యాంపు..






## మమతా అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్, బిగ్ టీవీ సహకారంతో నిర్వహణ..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

మియాపూర్ డివిజన్ పరిధిలోని బీకేఎంక్లేవ్ కమ్యూనిటీ హాల్ ,బీకే ఎంక్లేవ్ కాలనీ నందు మమతా అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత మెగా మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపుకు ముఖ్య అతిథులుగా వి.జగదీశ్వర్ గౌడ్ శేరిలింగంపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ ఇంచార్జ్, టిపి సి సి జనరల్ సెక్రటరీ,మారబోయిన రఘునాథ్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర యాదవ సంఘం కార్పొరేషన్ చైర్మన్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..యలమంచి ఉదయ్ కిరణ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గా మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ గా సేవలందిస్తూ సామాజిక సేవ పట్ల నిబద్ధతతో, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలనే సంకల్పంతో పనిచేస్తు ప్రజల మన్ననలు అందుకుంటున్న మియాపూర్ కి చెందిన యువ నాయకుడు యలమంచి ఉదయ్ కిరణ్ ,అనేక ప్రతిష్టాత్మక జాతీయ గౌరవాలను అందుకుని తెలంగాణకు, మియాపూర్ ప్రాంతంకు గర్వకారణంగా నిలిచారు. సేవా ప్రస్థానంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందారు అని తెలిపారు. సమ్మర్ కూలింగ్ స్టేషన్లు ప్రతీ వేసవిలో విశ్రాంతి కేంద్రాలు, అనుబంధ గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు -- వెనుకబడిన ప్రాంతాలకు వైద్య సేవలుయలమంచి ఉదయ్ కిరణ్ ఛారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు ప్రజల హృదయాలను తాకుతూ, మియాపూర్ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రజల మద్దతును పొందుతున్నాయి. అటు రాజకీయ రంగంలో కూడా అందరూ మన్ననలు పొందుతూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. గొప్ప పరిణామం అని,ఇంతటి గొప్ప కార్యక్రమం చేపట్టడం చాలా ఆనందంగా ఉందని నిర్వాహకులను అభినందించారు. యలమంచి ఉదయ్ కిరణ్ తన టీం సభ్యులు వారి సేవలను ఇంకా విస్తృత పరిచి మంచి పేరు తెచ్చుకోవాలి అని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. ఎంతో మంది వ్యాధిని గుర్తించలేక వైద్యానికి దూరమవుతూ అనేక రోగాల బారిన పడుతున్నారని,రోగికి వచ్చిన వ్యాధిని గుర్తించలేక హాస్పిటల్‌కి వెళ్లే స్తోమత లేక దుర్భరమైన జీవితం గడుపుతూ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని అలాంటి వారి కోసం యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ముందుకు వచ్చి ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా గొప్ప విషయం అని, నిర్వాహకులను, వైద్యులను అభినందించారు.. అనంతరం యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ లో వివిధ రకములైన సేవా కార్యక్రమాలకి నాకు సహకరించి ప్రోత్సహిస్తున్న ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారికి మా టీం తరుపున వారికి హృదయ పూర్వక కృతజ్ఞతలు అని ఈ సందర్భంగా తెలిపారు. అలాగే "ఈ మెగా మెడికల్ క్యాంప్ ద్వారా అనేక మంది కి అవసరమైన వైద్య సహాయం అందించడంలో మా ప్రయత్నం విజయం సాధించింది. మియాపూర్ డివిజన్‌లోని ప్రజల సంక్షేమం కోసం సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తాము" అని తెలిపారు. అలాగే, మమతా అకాడమీ ఆఫ్ మెడికల్ హాస్పిటల్, యాజమాన్యానికి ఉచిత రవాణా మరియు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, ప్రజల ఆరోగ్యమేలుకు, మెరుగైన ఆరోగ్య పరిష్కారాలను అందించేందుకు చేసిన గొప్ప ప్రోత్సాహక చర్యలకు సహకారం అందిస్తున్న బిగ్ టీవీ మేనేజ్మెంట్ కూడా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా బీకే ఎంక్లేవ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు. సుమారుగా 300 లమంది పైగ వివిధ ఆరోగ్య పరీక్షలు ఈ క్యాంపులో చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైభవ్,రావిపాటి వెంకటేశ్వర్లు (అధ్యక్షులు), ధనుంజయ (జనరల్ సెక్రటరీ), విజయ భాస్కర్,నరేందర్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,పద్మ ,సాయి కృష్ణ,మోహన్ రెడ్డి,ఎంసీ రెడ్డి,కృష్ణ,షా , కేవీరావు,మన్నేపల్లి సాంబశివరావు, అట్టేపల్లి రాంప్రభు,రవీందర్ రెడ్డి,మిర్యాల ప్రీతం,కుమార్,రాంచందర్,రవి,శ్రీనివాస్ ముదిరాజ్,సత్య రెడ్డి,కృష్ణ గౌడ్,శేఖర్ ముదిరాజ్,సింధారా,నవ్యశ్రీ,భాగ్య లక్ష్మి,శ్రీదేవి,జయ,నాజియా,విజయ,వెంకటేశ్వర్లు,బాబ్జీ,గోపాలకృష్ణ,ఎస్సీఆర్సీమూర్తి,శ్రీనివాసులు,సత్యనారాయణ,రాజేష్ ,వంశీ,కార్తీక్,దినేష్ గౌడ్,గిరి,మహేందర్,లక్ష్మణ్ రావు, ,నరేందర్,శ్రీనివాస్,చక్రపాణి,రాజేశ్వరి,సి వాచ్ సాంబయ్య , బాల మురళి,నవీన్,సాయి కృష్ణ, సాధన, సత్య రెడ్డి, తాంద్ర రామచంద్ర గౌడ్, వెంకటేష్, శివ ముదిరాజ్ ప్రవీణ్, నాగ సాయి, నరేష్, వినోద్, వంశీ చౌదరి, వాసు కామినేని, సాయి నిఖిల్, రత్న చారి, నాగ సాయి బొబ్బ, మధు, శరత్, రాధా కృష్ణ, శివ ప్రసాద్, సర్దార్, నరేష్, కర్రి నాని,అశోక్ , నరేష్, దినేష్ గౌడ్, కార్తీక్,శ్రీను , రవి, వెంకటేష్, నరేష్, ఇరాన్ జగన్ రామస్వామి, కిరణ్, బండి రామకృష్ణ, సురేష్, నరేష్, సంజయ్, ధన్రాజ్, ప్రశాంత్, సల్మాన్, ఆసిఫ్, కరీం, మణిక్, శేఖర్, ప్రసాద్, రఘు, సత్యనారాయణ, వలభనేని నరసింహరావు, ప్రకాష్, సత్య, శేషగిరిరావు, అనేకమంది ప్రముఖులు పాల్గొన్నారు.

# సేవా పథంలో మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్

## కార్యకర్తలతో కలిసి మజ్జిగ పంపిణీ చేసిన కాంగ్రెస్ ఇంచార్జ్ లక్ష్మి కాంత్ రెడ్డి

**మల్కాజ్‌గిరి నీలగిరి వార్త**

ప్రజల కష్టాల్లో తోడుండటమే కాంగ్రెస్ పార్టీ మరియు మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ధ్యేయమని మల్కాజ్‌గిరి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ లక్ష్మి కాంత్ రెడ్డి అన్నారు. శనివారం బలరాం నగర్ డివిజన్ ప్రెసిడెంట్ మోర శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఓల్డ్ పీస్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు.?ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులను ఉద్దేశించి లక్ష్మి కాంత్ రెడ్డి మాట్లాడుతూ.. వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి ఇలాంటి ఉచిత మజ్జిగ కేంద్రాలు ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ బ్లాక్ ప్రెసిడెంట్ టి. వెంకటేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బి.కె. శ్రీనివాస్ లతో పాటు డివిజన్ పరిధిలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు మరియు భారీ సంఖ్యలో కాంగ్రెస్ కుటుంబ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# అవినీతి అధికారుల వెనుక ఉన్న ప్రతి ఒక్కరిని అరెస్టు చేయాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**



మేడ్చల్ జిల్లా డిప్యూటీ కలెక్టర్ వంశి మోహన్ 100 కోట్ల పైబడి అవినీతిని కనిపెట్టిన ఏసీబీ అధికారులు దానికి ప్రధానమైన కారకులను కూడా కనిపెట్టి అవినీతిపరులను కటకటాల వెనకాలకు పంపించాల్సిందిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ నేడు పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో మేడ్చల్ జిల్లాలోని వేలాది ఎకరాల ప్రభుత్వ భూమి ఆయా మండలాల్లో కబ్జాలకు గురైందని, ఆ కబ్జాలు ఏ ఒక్కరి వల్ల సాధ్యం కాదని దాని వెనకాల ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకుల హస్తం లేకుండా జరగదన్నారు. గతంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్గా పనిచేసిన ఆమెయ్ కుమార్, ఇప్పటి డిప్యూటీ కలెక్టర్ వంశీ మోహన్, మొన్న అరెస్ట్ అయిన జలమండలి అధికారి అనంతలక్ష్మి కుమార్ లాంటివారు అనేకమంది అవినీతికి పాల్పడడం వారి దగ్గర వందల కోట్ల విలువైన డబ్బులు స్థలాలు వస్తువులు దొరకడం చూస్తుంటే ప్రభుత్వ వ్యవస్థలో అవినీతి ఎంత విస్తరించిందో అర్థం అయిందని కావున ఏసీబీ అధికారులు అవినీతిలో దొరికిన ప్రభుత్వ అధికారులపై మాత్రమే దృష్టి పెట్టకుండా వారికి సహకరించిన ప్రతి ఒక్కరిని చట్టరీత్యా శిక్షించాలని కోరారు. ప్రభుత్వ భూములను కబ్జాలు చేసి వాటిని ప్లాట్లుగా మార్చి బిల్డింగులుగా చేసేందుకు రెవెన్యూ వ్యవస్థ, మున్సిపల్ వ్యవస్థ, ఎలక్ట్రికల్ వ్యవస్థ, వాటర్ వర్క్స్ వ్యవస్థ లు అవసరమైతయని కాబట్టి పై అధికారులు చేసిన అవినీతిలో ఈ వ్యవస్థల నుండి ఎవరో ఒకరు మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సహకార అందించాల్సిందేనని అలాంటి వారిని గుర్తించి శిక్షించాల్సిందేనని డిమాండ్ చేశారు. దొరికిన అధికారులను మాత్రమే శిక్షిస్తే అవినీతిని రూపుమాపలేమని దానికి అసలు కారణమైనటువంటి కారకులను గుర్తించి శిక్షిస్తే భవిష్యత్తులో అవినీతిని రూపుమాపవచ్చు అని అన్నారు.

# సెంట్రింగ్ కాంట్రాక్టర్ల సమస్యలు పరిష్కారమయ్యే వరకు వారికి బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుంది






## బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

నగరంలోని ఇందిరాపార్క్ వద్ద గల ధర్నా చౌక్ వద్ద "గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు" ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన "సెంట్రింగ్ పని బంద్" ధర్నా కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ హాజరై ధర్నాకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐకమత్యమే మహాబలమని, సెంట్రింగ్ కార్మికులంతా ఒకతాటిపై ఉండి సమస్యల పరిష్కారానికి పోరాడినప్పుడే వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కారమవుతాయన్నారు.

భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మికులకు కార్మిక శాఖ నుంచి శాశ్వత గుర్తింపు కార్డుతో పాటు 55 సంవత్సరాలు నిండిన ప్రతీ కార్మికుడికి 3000 రూపాయల పెన్షన్ సదుపాయాన్ని కల్పించాలని భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మికుడికి ఈఎస్ఐ ఆసుపత్రిలో వైద్య సదుపాయం కల్పించాలన్నారు. నిర్మాణ సమయంలో ప్రమాదవశాత్తు మరణించిన భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మికులకు కార్మిక శాఖ నుంచి ప్రభుత్వ వారి చెల్లించి నష్టపరిహారాన్ని 20 లక్షలకు పెంచాలి. సంక్షేమ బోర్డు తో సంబంధం లేకుండా సెంట్రింగ్ కార్మికుడు ప్రమాదాల బారిన పడితే పోలీస్ స్టేషన్లో నమోదైన ఎఫైర్ ప్రామాణికంగా చేసుకొని నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. సెంట్రింగ్ కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి కృషి చేస్తామని, సెంట్రింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించేంత వరకు బిఆర్ఎస్ పార్టీ వారికీ మద్దతుగా నిలిచి సెంట్రింగ్ కార్మికుల సమస్యల పై పోరాడేందుకు టిఆర్ఎస్ పార్టీ వారికి మద్దతుగా ఉంటుందని అన్నారు. భవన నిర్మాణ ప్రాంతాలలో తరచూ సెంట్రింగ్ మెటీరియల్ దొంగతనానికి గురవుతుంది, అట్టి మెటీరియల్ను దొంగిలించిన వారిపై చట్టరీత్యా క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. సెంట్రింగ్ మెటీరియల్ ను దొంగతనంగా కొనుగోలు చేసే స్క్రాప్ దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలి. రైల్వే మెటీరియల్ మాదిరిగానే సెంట్రింగ్ మెటీరియల్ కు ప్రత్యేక గుర్తింపునిస్తూ దొంగతనాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. సెంట్రింగ్ పద్ధతిలో ఉన్న వారికి ప్రతి అమావాస్యకు చట్టబద్ధంగా సెలవుదినంగా ప్రకటించి కార్మిక మరియు పోలీస్ శాఖల సహకారం అందేలా చూడాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పి.కృష్ణ, చైర్మన్ ఎస్ పరశురాం రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎండి. చాంద్ పాషా, జై దుర్గ భవాని సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కుంట వేణుగోపాల్, షాపూర్ నగర్ జోన్ అధ్యక్షులు మక్బుల్, దుండిగల్ జోన్ అధ్యక్షులు సదానందం, ఉపాధ్యక్షులు సిహెచ్. సత్తిబాబు, కుంటి వీరేష్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, కోశాధికారి ఎం.వీరేష్, శివశంకర్, శ్రీనివాస్, వివిధ వివిధ సంఘాల కార్యవర్గ సభ్యులు బి.యాదగిరి, పి.వీరేష్, వి.రాకేష్, ఈశ్వర్, కృష్ణ, మహంకాళి రావు, సత్యనారాయణ, ముని, సంజీవులు వెంకటేశ్వరరావు, ఇంద్రసేనారెడ్డి, నరసింహారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రింగ్ కార్మికుల డిమాండ్ల సాధన కై సమ్మె ఉధృతి ఇందిరా పార్క్ వద్ద ధర్నా..

## మరో వారం కొనసాగింపు నిర్ణయం..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

: శేరిలింగంపల్లి నియోజక వర్గం కొండాపూర్ సెంట్రింగ్ యూనియన్ ఆధ్వర్యంలో చైర్మన్ విశ్వనాథ్ యాదవ్, ప్రెసిడెంట్ రాము యాదవ్, జనరల్ సెక్రటరీ సామ ఎల్లారెడ్డి, వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో సెంట్రింగ్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన సమ్మె ఉధృతంగా కొనసాగుతోంది. సెంట్రింగ్ రేటును రూ.51 పెంచాలని, కార్మికులకు ఈఎస్ఐ కార్డుల సౌకర్యం కల్పించాలని , ప్రతి నిర్మాణ స్థలంలో సెంట్రింగ్ మెటీరియల్ దొంగతనాలను అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. మే 16 నుంచి ప్రారంభమైన ఈ సమ్మె 8వ రోజుకు చేరుకోగా, శనివారం (23-05-2026) కొండాపూర్ యూనియన్ తరఫున సుమారు 200 మంది కాంట్రాక్టర్లు టూ-వీలర్ ర్యాలీ నిర్వహించారు. కొండాపూర్ నుంచి ధర్నా చౌక్ వరకు భారీ ర్యాలీ చేపట్టి, అనంతరం ఇందిరా పార్క్ వద్ద కి చేరి దర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ జనరల్ సెక్రటరీ సామ ఎల్లారెడ్డి మాట్లాడుతూ, "మా న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు సమ్మెను విరమించే ప్రసక్తే లేదు" అని స్పష్టం చేశారు. అలాగే, సమ్మెను మరో వారం రోజుల పాటు కొనసాగించాలని ఈ రోజు సమావేశంలో తీర్మానించినట్లు నాయకులు తెలిపారు.



# అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో నాలుగో శనివారం అన్నదాన కార్యక్రమం..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారాంత అన్నదాన కార్యక్రమంలో భాగంగా 4వ శనివారం అన్నదాన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా అవసరమైన వారికి ప్రేమతో, సేవాభావంతో అన్నదానం అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ఏ ఆర్ పి టీమ్ సభ్యులు, ట్రస్ట్ ప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అట్టేపల్లి రామప్రభు మాట్లాడుతూ.. సమాజ సేవలో భాగంగా భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ట్రస్ట్ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.



# మంత్రాలయం బస్టాండ్‌లో ఆర్టీసీ ఈడీ బ్రహ్మానందరెడ్డి ఆకస్మిక తనిఖీ

**మంత్రాలయం, మే 23 నీలగిరి వార్త**

మంత్రాలయం బస్టాండ్‌లో ఆర్టీసీ ఈడీ బ్రహ్మానంద రెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆర్ఎం శ్రీనివాసులు, ఎమ్మిగనూరు డిపో మేనేజర్ మద్దిలేటి నాయుడుతో కలిసి బస్టాండ్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. బస్టాండ్‌లోని తాగునీటి వసతి, మరుగుదొడ్లు, భక్తులకు విశ్రాంతి ప్రదేశాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. మంత్రాలయానికి వచ్చే వేలాది మంది భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పరిశుభ్రత పాటించాలని, తాగునీరు నిరంతరం అందుబాటులో ఉంచాలని, మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని ఈడీ స్పష్టం చేశారు. భక్తులకు మెరుగైన సేవలు అందించడమే ఆర్టీసీ లక్ష్యమని, ఇందులో ఎటువంటి అలసత్వం వహించవద్దని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వార్డు సభ్యులు బేగరి రాంచంద్రయ్య మాతృమూర్తి జ్ఞాపకార్థ కూడిక లో పాల్గొన్న ఎమ్మెల్యే కాలే యాదయ్య.

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

అక్నాపూర్ గ్రామ వార్డు సభ్యులు బేగరి రామచంద్రయ్య,తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం అధ్యక్షులు బేగరి దేవదాస్ మాతృమూర్తి స్వర్గీయ బేగరి చంద్రమ్మ జ్ఞాపకార్థ కూడిక కార్యక్రమం శనివారం వారినివాసంలో జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య హాజరై బేగరి చంద్రమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బేగరి చంద్రమ్మ ఎంతో కష్టపడి కుటుంబాన్ని ముందుకు నడిపించిన గొప్ప మహిళ అని కొనియాడారు. గ్రామ ప్రజలతో ఆప్యాయంగా మెలుగుతూ అందరి ప్రేమాభిమానాలు పొందారని గుర్తు చేశారు. పెద్దలను గౌరవించడం, వారి జ్ఞాపకాలను స్మరించుకోవడం ప్రతి కుటుంబ బాధ్యత అని అన్నారు. సమాజంలో కుటుంబ విలువలను,బంధాలను మరింత బలపరుస్తాయని పేర్కొన్నారు. బేగరి దేవదాస్ కుటుంబం గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ ముందుండి సేవలు అందిస్తోందని ఎమ్మెల్యే ప్రశంసించారు. గ్రామంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. కుటుంబ సభ్యులు నిర్వహించిన ఈ జ్ఞాపకార్థ కూడిక కార్యక్రమం ఎంతో ఆదర్శప్రాయమని అన్నారు. బేగరి చంద్రమ్మ సేవలను స్మరించుకుంటూ పలువురు గ్రామ పెద్దలు ఆమెతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులు వచ్చిన అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోపాల్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు చంద్రయ్య గౌడ్,బలరాం,నాయకులు కందాడ నాగిరెడ్డి, రంగారెడ్డి,ఆనంద్ రాజ్, నర్సిములు, వెంకటయ్య, రామచంద్రయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ కు అభినందనలు తెలిపిన శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

హైదరాబాద్: తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ (టీబీఎస్పీ) నూతన చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన శ్రీ బసవరాజు శ్రీనివాస్ రావుని, శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ అధ్యక్షతన సంఘ కార్యవర్గ సభ్యులు సీనియర్ జర్నలిస్ట్ సర్వేపల్లి రమేష్ కుమార్, సింహాచలం శ్రీధరాచార్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బ్రాహ్మణ సమాజ సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలతో కూడిన “అభినందన పూర్వక వినతి పత్రం”ను అందజేశారు. ముఖ్యంగా గత నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్న వి. వో.ఇ.ఎస్, బెస్ట్ తదితర పథకాల బకాయిల విడుదల, పేద బ్రాహ్మణ కుటుంబాలకు హెల్త్ ఇన్సూరెన్స్, బ్రాహ్మణ భవనాల నిర్మాణం, వేద పాఠశాలలకు సహాయం, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు, అర్చకులకు జీవన భృతి, వృద్ధ వేద పండితులకు ఆర్థిక సహాయం, పేద విద్యార్థులకు విద్యా సహకారం మరియు పేద, మధ్యతరగతి బ్రాహ్మణ కుటుంబాల సొంతింటి కల సాకారం వంటి అంశాలను వినతి పత్రంలో ప్రస్తావించారు. ఈ విషయాలపై త్వరితిగతిన చర్యలు చేపట్టాలని సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ చైర్మన్ కు విజ్ఞప్తి చేశారు.

ఈ అంశాలపై చైర్మన్ శ్రీ బసవరాజు శ్రీనివాస్ రావు సానుకూలంగా స్పందిస్తూ, బ్రాహ్మణ సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్, సంఘ కార్యవర్గ సభ్యులు, ముఖ్య సలహాదారులు సీనియర్ జర్నలిస్ట్ సర్వేపల్లి రమేష్ కుమార్, సంఘం కార్యదర్శి సింహాచలం శ్రీధరాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.





# యువత క్రీడలను జీవితంలో భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ పిలుపు.

**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త మే 23**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా నిర్వహించిన యువత క్రీడోత్సవాలు ఘనంగా ముగింపు. మే 18 నుంచి 23 వరకు జిల్లా వ్యాప్తంగా క్రీడా పోటీలు నిర్వహణ. యువతలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాల పెంపుకు క్రీడలు కీలకమని కలెక్టర్ వ్యాఖ్య. గ్రామీణ--పట్టణ యువత ఉత్సాహభరిత భాగస్వామ్యాన్ని అభినందించిన జిల్లా కలెక్టర్. క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి, సమయపాలన అలవాటుకు దోహదమని సూచన. విజేతలకు బహుమతులు,ప్రశంసాపత్రాలు అందజేసిన కలెక్టర్. ఓటమిని విజయానికి మెట్టుగా తీసుకుని మరింత కృషి చేయాలని యువతకు సూచన. జిల్లా యువత రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే సామర్థ్యం కలిగి ఉందని కలెక్టర్ ఆశాభావం. క్రీడలను భవిష్యత్తులో ఉపాధి అవకాశాలుగా కూడా మలచుకోవచ్చని సూచన. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన జ్యూట్ బ్యాగులను ఆవిష్కరించి పంపిణీ చేసిన కలెక్టర్ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర సహా పలువురు అధికారులు పాల్గొన్నారు. సమర్పించాలని కలెక్టర్ ఆదేశం సాగునీటి ప్రాజెక్టులు పూర్తైతే వేలాది ఎకరాలకు నీరు అందుబాటులోకి వస్తుందని వెల్లడి వ్యవసాయ ఉత్పాదకత పెంపుకు సాగునీటి ప్రాజెక్టులు కీలకమని కలెక్టర్ వ్యాఖ్య సమావేశంలో ఇరిగేషన్ ఎస్సీ పార్థసారథి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు, ఆర్డీవోలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, తహసీల్దార్లు పాల్గొన్నారు



# తిప్పారపు సంపత్‌ను పార్టీ నుండి సస్పెండ్ చేయాలి

**కవ్వంపల్లిని విమర్శించే నైతిక అర్హత సంపత్‌కు లేదు**

**కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి టేకుల శ్రావణ్ తీవ్ర విమర్శలు**

**హుజురాబాద్ రూరల్, మే 23నీలగిరి వార్త**



కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న తిప్పారపు సంపత్‌పై పార్టీ అధిష్టానం వెంటనే క్రమశి క్షణ చర్యలు తీసుకుని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి టేకుల శ్రావణ్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, నాయకత్వాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తూ పార్టీ ప్రతి ష్టను మసకబార్చే ప్రయత్నం చేస్తున్న వారిని ఉపేక్షించరాదని ఆయన పేర్కొన్నారు. సుమారు పదిమంది తో ఒక ముఠాగా ఏర్పడి అక్రమ వసూళ్లకు పాల్ప డిన నీకు ఎలాంటి మచ్చలేని మానకొ ండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనా రాయణ ను విమర్శించే నైతిక అర్హత లేదని అన్నారు. విమర్శించే హక్కు లేదు. గతంలో వ్యాపార వేత్తలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులను లక్ష్యంగా చేసుకుని బ్లాక్‌మెయిల్ ఆరోపణలతో జైలుకు వెళ్లిన జీవితాన్ని మరిచిపోవద్దని గుర్తు చేశారు. అప్పట్లో ఇలాంటి వ్యవహారాల కారణంగానే పోలీసు అధికారులు ఆయనపై పీడీ యాక్ట్ నమోదు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ, అదే పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించడం దురదృష్టకరమని టేకుల శ్రావణ్ మండిపడ్డారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తూ వ్యక్తిగత ప్రయోజనాల కోసం రాజకీయాలు చేయడం కాంగ్రెస్ కార్యకర్తల మనోభావాలను దెబ్బతీస్తోందన్నారు. పార్టీ నాయకులపై నిరాధార ఆరోపణలు చేస్తూ రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నించడం సరైన పద్ధతి కాదన్నారు. గతంలో బీఆర్ఎస్ నాయకుల అండదండలతో రాజకీయ నాయకులను, వ్యాపారవేత్తలను బెదిరించి బ్లాక్‌మెయిల్ చేసిన నీచ చరిత్ర సంపత్‌దేనని ఆయన ఆరోపించారు. అలాంటి వ్యక్తి ఇప్పుడు కాంగ్రెస్ నాయకులపై విమర్శలు చేయడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాజకీయాల్లో విలువలు, నైతికత ఉండాలని, వ్యక్తిగత స్వార్థం కోసం పార్టీని ఉపయోగించుకునే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎన్నో కష్టాలు పడి పార్టీని బలోపేతం చేస్తున్న సమయంలో కొందరు వ్యక్తులు పార్టీకి నష్టం కలిగించే విధంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. ఇలాంటి వారిపై అధిష్టానం వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. పార్టీకి వ్యతిరేకంగా పని చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించకూడదని, నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# పాలీసెట్ ఫలితాలలో “శ్రీవిజ్ఞాన్ స్కూల్” సంచలనం

**రాష్ట్ర టాప్-5 స్థాయిలో ప్రతిభ... మణుగూరుకు గర్వకారణం**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిదినీలగిరి వార్త మే: 23**



మణుగూరు విద్యారంగంలో “శ్రీవిజ్ఞాన్ స్కూల్” మరోసారి తన విజయ జైత్రయాత్రను కొనసాగించింది. 2026 తెలంగాణ పాలీసెట్ ఫలితాలలో శ్రీవిజ్ఞాన్ విద్యార్థి వాసం కార్తీక్ అద్భుత ప్రతిభ కనబరిచాడు. 120 మార్కులకు గాను 116 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో టాప్-5 ప్రతిభావంతులలో ఒకరిగా నిలిచాడు. ఓవర్ ఆల్‌గా 164వ ర్యాంక్ సాధించడం మణుగూరు పట్టణానికి గర్వకారణంగా మారింది. విద్యార్థి సాధించిన ఈ ఘనతపై పట్టణ ప్రజలు, తల్లిదండ్రులు, విద్యావేత్తలు అభినందనల వర్షం కురిపిస్తున్నారు. ఇప్పటికే పదవ తరగతి ఫలితాలు, పోటీ పరీక్షల్లో వరుస విజయాలతో ప్రత్యేక గుర్తింపు పొందిన శ్రీవిజ్ఞాన్ స్కూల్, ప్రతి ఏడాది తన సత్తాను చాటుకుంటూ ముందుకు సాగుతోంది. నాణ్యమైన విద్య, క్రమశిక్షణ, ప్రత్యేక అకాడమిక్ ప్రణాళికలతో విద్యార్థులను రాష్ట్ర స్థాయి ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతున్నామని ఈ ఫలితాలు మరోసారి రుజువు చేశాయి. ఈ సందర్భంగా స్కూల్ కరెస్పాండెంట్ సప్పిడి సాంబశివరెడ్డి మాట్లాడుతూ,“విద్యార్థుల కష్టపాటు, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల విశ్వాసమే మా విజయాలకు ప్రధాన బలం. భవిష్యత్తులో ఇంకా ఉన్నత విజయాలు సాధించి మణుగూరు కీర్తిని రాష్ట్ర స్థాయిలో మరింత ఎత్తుకు తీసుకెళ్తాం” అని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థి వాసం కార్తీక్‌ను స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు ఘనంగా అభినందించారు.

# ఆమె కళ్ళు సజీవం.

**కమాన్ పూర్‌నీలగిరి వార్త మే 23.**

మరణించి ఇద్దరికీ చూపు ఇవ్వడం జరిగింది. వివరాలు కి వెళ్తే సదాశయ ఫౌండేషన్ ముఖ్య సలహాదారులు , సత్యసాయి సేవా సమితి 8వ కాలనీ కన్వీనర్. నూక రమేష్ తల్లి నూక ప్రేమలీల గారు అనారోగ్యంతో వారి నివాసం రాంపూర్ లో మరణం...నేత్రదానం చేసి ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుటుంబ సభ్యులు .. అభినందనలు తెలిపిన సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్, సత్యసాయి సేవా సమితి ప్రతినిధులు... సదాశయ ఫౌండేషన్ ముఖ్య సలహాదారులు, సత్య సాయి సేవాసమితి 8వ కాలనీ కన్వీనర్ నూక రమేష్ తల్లి నూక ప్రేమలీల అనారోగ్యంతో వారి నివాసం హన్మకొండ జిల్లా, కాజీపేట మండలం, హన్మకొండ రాంపూర్ లో మరణించగా, రమేష్ నేత్రదానంపై కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించగా అంతా ఒప్పుకోగా , సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో , ఎల్ వి పి టెక్నీషియన్ లక్ష్మణ్ సహకారంతో కార్నియాలు సేకరించి హైద్రాబాద్ ఐ బ్యాంక్ పంపించడం జరిగింది. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుమారులు, కోడండ్లు నూక రమేష్ - వాణి,..రాజేందర్ -నాగలక్ష్మి,.. రాం నర్సయ్య - సుజాత..వేణు -సబిత,.. కూతుర్లు అల్లుండ్లు.. గర్రెపల్లి జ్యోతి- శ్రీధర్.. పుల్లూరి అరుణ -రాజేందర్ మనుమలు మనుమరా0డ్లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ప్రచార కార్యదర్శి వాసు గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, కొండ సమ్మయ్య సెంటినరీ కాలనీ లయన్స్ క్లబ్ డైరెక్టర్ లయన్ వెంకట రమణారెడ్డి , మారుతి, పలు ప్రాంతాల సత్యసాయిసేవాసమితి ప్రతినిధులు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు. ప్రోగ్రాం లో భాగంగా కోటగుళ్ల పరిసరాలను పరిశుభ్రం చేసిన క్రీడాకారులు మరియు ఆర్కియాలజీ డైరెక్టర్ బుజ్జి, సెక్యూరిటీ రాజు, సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు రవీందర్ తదితరులను

# పాలీసెట్ -2026లో మెట్‌పల్లి విద్యార్థినికి రాష్ట్ర ర్యాంక్

**మెట్ పల్లినీలగిరి వార్త మే 23:**

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణానికి చెందిన పెరంబుదూరి వేద శ్రీ పాలీసెట్ -2026లో ప్రతిభ కనబరిచింది. ఎంపీసీ, ఎంబైపీసీ స్ట్రీమ్‌లలో 120 మార్కులకు గాను 117 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 121వ ర్యాంక్ దక్కించుకుంది. వేద శ్రీ, పెరంబుధురి శ్రీధర్ కుమార్తె. మెట్‌పల్లి విద్యార్థిని రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించడం పట్ల కోచింగ్ సెంటర్ నిర్వాహకులు దేవేందర్ గౌడ్, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. కృషి, పట్టుదలతో ఈ విజయాన్ని సాధించినట్లు వేద శ్రీ తెలిపింది. పలువురు విద్యావేత్తలు ఆమెను అభినందించారు.



# నిందితులను అరెస్టు చేయాలి

## టి ఏ వై యస్ జిల్లా అధ్యక్షులు క్యాదాసి ప్రభాకర్

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

పెగడపల్లి గ్రామంలో అట్రాసిటీ కేసు పెట్టి నిందితులను అరెస్ట్ చేయకపోవడం అంటే చట్టాన్ని అవమానించడమేపెగడపల్లి గ్రామం లో దళితులను ఎల్లమ్మ గుడిలోకి వెళ్లనీయకుండా అవమానించిన ఘటనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినప్పటికీ ఇప్పటివరకు నిందితులను అరెస్ట్ చేయకపోవడం తీవ్ర ఆగ్రహానికి గురిచేస్తోంది. ఇది కేవలం పోలీసుల నిర్లక్ష్యం కాదు .దళితుల ఆత్మగౌరవాన్ని తుంగలో తొక్కే ప్రమాదకర వైఖరి.దళితులపై దాడి జరిగితే కేసు పెడతారు... కానీ అరెస్ట్ చేయరు. ఇదేనా రాజ్యాంగ పాలన? ఇదేనా సామాజిక న్యాయం? దళితుల హక్కుల విషయంలో అధికార యంత్రాంగం ఎందుకు మౌనం పాటిస్తోంది? నిందితులు బయట తిరుగుతుంటే బాధిత కుటుంబాలు భయంతో జీవించాల్సిన పరిస్థితి ఎందుకు రావాలి?డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రతి మనిషికి సమాన హక్కులు ఇచ్చింది. కానీ గ్రామాల్లో ఇంకా కుల అహంకారం చెలరేగుతూ దళితులను దేవాలయాల వద్ద అని అవమానించడం దేశానికి మచ్చ. అంతకంటే దారుణం --- పోలీసులు చర్యలు తీసుకోవాల్సిన సమయంలో రాజకీయ ఒత్తిళ్లకు లోనై నిందితులను కాపాడే ప్రయత్నం జరుగుతోందనే అనుమానాలు ప్రజల్లో పెరుగుతున్నాయి.ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం సాధారణ చట్టం కాదు. దళితులపై జరిగే సామాజిక దాడులను అరికట్టడానికి రూపొందించిన రక్షణ కవచం. ఆ చట్టం కింద కేసు నమోదైతే వెంటనే అరెస్ట్ చేయాల్సిన బాధ్యత పోలీసులపై ఉంది. కానీ ఇక్కడ మాత్రం ఆలస్యం పేరుతో న్యాయాన్ని చంపేస్తున్నారు.మా డిమాండ్లు స్పష్టం:వెంటనే నిందితులను అరెస్ట్ చేయాలిబాధిత కుటుంబాలకు పూర్తి రక్షణ కల్పించాలిఘటనపై స్పెషల్ ఇన్వెస్టిగేషన్ చేపట్టాలి.దళితుల గౌరవాన్ని కాపాడలేని పాలన ప్రజాస్వామ్యానికి అర్హత లేదు.న్యాయం కోసం అడిగితే మౌనం... అవమానం జరిగితే నిర్లక్ష్యం... ఇక ఈ అన్యాయాన్ని సహించేది లేదు.నిందితులను వెంటనే అరెస్ట్ చేయకపోతే భారీ ఉద్యమాలు, రాస్తారోకోలు, ధర్నాలు, కలెక్టరేట్ ముట్టడులు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాము.



# పదో తరగతి ఫలితాల్లో మేడిపల్లి శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

మేడిపల్లి శ్రీ చైతన్య పాఠశాలలో ఈ ఏడాది కూడా విద్యార్థుల ప్రభంజనం కొనసాగింది. మేడిపల్లి శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభకు మరోసారి అద్దం పడుతున్నది. ఇందులో భాగంగా జె.అభిషేక్ (590) మార్కులతో పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచాడు. ద్వితీయ స్థానంలో కే. ప్రణమ్య, వి.సాయి శ్రీ హంసిని , ఎస్.సాయి శ్రీ (586) తృతీయ స్థానంలో జి. వైష్ణవి, పి శివమేధ (585),ఎ.సిరి చందన, జి.గగన్ కుమార్, జీ.తనుష్ (584) మార్కులు సాధించారు. వీటితో పాటు 550 కి పైగా మార్కులు 62 మంది విద్యార్థులు, 500 కు పైగా మార్కులు 101 మంది విద్యార్థులు 101, మొత్తం 132 మంది విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించారు. మేడిపల్లి శాఖ యావరేజ్ 533 మార్కులతో ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా నారాయణగూడ జోన్ ఏ.జీ.ఎం మొఘల్ నూర్ మహమ్మద్ అలీ, ఆర్.ఐ బండి వెంకట్, అకాడమిక్ కో.ఆర్డినేటర్ రాజేంద్రప్రసాద్, పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు సాధించిన విజయాలు భవిష్యత్తులో బలమైన పునాది అవుతాయని ఇలాగే మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయంపై వారి తల్లిదండ్రులు ఆనంద వ్యక్తం చేస్తూ పాఠశాల ఉపాధ్యాయులు అందిస్తున్న నాణ్యమైన విద్యకు కృతజ్ఞతలు తెలిపారు. మొత్తం మీద మేడిపల్లి శ్రీ చైతన్య పాఠశాల మరోసారి తన ప్రతిభను చాటుతూ విద్యారంగంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది.



# ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుండి మున్సిపల్ పాలనా?

## చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి తీవ్ర ఆగ్రహం

## కామారెడ్డి మున్సిపాలిటీని ఎమ్మెల్యే తన ఎక్స్టెన్షన్ కౌంటర్ గా మార్చుకున్నారు

## మున్సిపాలిటీకి ముమ్మాటికి రాజకీయ అధిపతి చైర్పర్సనే

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి మున్సిపాలిటీని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుండి నడిపించేందుకు జరుగుతున్న ప్రయత్నాలపై మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి ఇప్ప ఉమారాణి తీవ్రంగా మండిపడ్డారు. మున్సిపల్ అధికారులందరితో మే 23న క్యాంప్ ఆఫీస్‌లో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి కార్యాలయం నుండి కమిషనర్‌కు లేఖ రావడం, అధికారులపై ఒత్తిడి చేసి సమావేశం నిర్వహించడంపై ఆమె స్పందించారు. ఈ చర్యను అప్రజాస్వామికమని, తెలంగాణ మున్సిపాలిటీల చట్టం–2019 మరియు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు.ఈ సమావేశం గురించి ఎన్నికైన చైర్‌పర్సన్‌కు కనీస సమాచారం లేకపోవడాన్ని చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి తప్పుపట్టారు. “మున్సిపాలిటీలు రాజకీయ నాయకుల సొంత ఆస్తులు కావు. 74వ రాజ్యాంగ సవరణ ప్రకారం ప్రజలచే ఎన్నికైన చైర్‌పర్సనే మున్సిపాలిటీకి రాజకీయ అధిపతి. చట్టప్రకారం ఎమ్మెల్యే కేవలం ఒక ఎక్స్–అఫీషియో సభ్యుడు మాత్రమే, వారికి ఎలాంటి కార్యనిర్వాహక అధికారాలు ఉండవు” అని ఆమె స్పష్టం చేశారు. ఎమ్మెల్యే మున్సిపాలిటీకి ఇచ్చే ఆదేశాలు ఏ మాత్రం చెల్లవు అని...ఏ నిర్ణయమైనా మున్సిపల్ కౌన్సిల్ తీసుకోవాల్సిందే అని గుర్తు చేశారు.కామారెడ్డి మున్సిపాలిటీని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ యొక్క ఎక్స్టెన్షన్ కౌంటర్ గా మార్చలేరు. ప్రజాస్వామ్య సంస్థలు రాజకీయ బెదిరింపుల కింద పనిచేయవు అని ఆమె హెచ్చరించారు.అధికార యంత్రాంగంపై ఒత్తిడి తీసుకువచ్చి బెదిరింపులకు దిగి...ప్రజల చేత ఎన్నికైన చైర్పర్సన్...కౌన్సిలర్లను పక్కనపెట్టి ఎమ్మెల్యే తన సొంత కార్యాలయంలో సమావేశం నిర్వహించడం తగదన్నారు. మున్సిపాలిటీ అధికారాలను తుంగలో తొక్కుతూ సమాంతర పరిపాలనను సృష్టిస్తూ, అధికారులపై ఒత్తిడి తెస్తూ స్థానిక సంస్థల స్వయంప్రతిపత్తిని దెబ్బతీస్తోందని ఉమారాణి ఆరోపించారు. ఏ అధికారంతో ఎమ్మెల్యే మున్సిపల్ యంత్రాంగాన్ని తన ఆఫీస్‌కు పిలిపించుకుంటున్నారని ఆమె ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం, మున్సిపల్ శాఖ తక్షణమే జోక్యం చేసుకుని మున్సిపాలిటీల గౌరవాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ అప్రజాస్వామిక ధోరణి ఇలాగే కొనసాగితే ప్రభుత్వపరమైన మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు



చేస్తామన్నారు. తనకు సమాచారం ఇవ్వకుండా ఈ సమావేశానికి హాజరైన ప్రతి ఒక్క అధికారి నుంచి వివరణ కోరుతామని తెలిపారు.

# వేములవాడ రూరల్ మండల అధ్యక్షులుగా నియమితులైన సోయనేని కరుణాకర్ పటేల్ కు సన్మానం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ వేములవాడ రూరల్ మండల అధ్యక్షులుగా నియమితులైన సోయనేని కరుణాకర్ పటేల్ ని శనివారం రోజున ఘనంగా సత్కరించడం జరిగింది గతంలో తను రెండు పర్యాయాలు సర్పంచ్ గా గ్రామంలో మరియు మండలంలో పార్టీకి అందించిన సేవలను గుర్తించుకొని పార్టీ ఇచ్చిన పిలుపుకు పార్టీ కార్యక్రమాలు తూచా తప్పకుండా అమలు చేస్తూ పార్టీకి విధేయుడై విధేయులుగా ఉంటూ గౌరవ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శీనన్న ఆశయ సాధన కొరకు కృషి చేస్తూ మరొకసారి పార్టీలో ఉన్నతమైన పదవిని తనకు అప్పగించడం జరిగింది ఈ సందర్భంగా ఆయనను కలిసి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుర్రం విద్యాసాగర్ పటేల్ చెట్ల తిరుపతి పోరెడ్డి రవీందర్ మరియు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పాట్రన్ మెంబర్‌గా డాక్టర్ ఎం. జైపాల్ రెడ్డి







## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ చేతుల మీదుగా సన్మానం

## వైస్ పాట్రన్ సభ్యత్వం పొందిన ఎం. సదాశివ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లాలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ప్రతిష్టాత్మక స్వచ్ఛంద సేవా సంస్థ “ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ”లో స్థానిక ఆర్.కె. విద్యాసంస్థల సీఈఓ, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎం. జైపాల్ రెడ్డి పాట్రన్ మెంబర్‌గా (రూ.25,000 సభ్యత్వం) చేరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ డాక్టర్ జైపాల్ రెడ్డిని శాలువాతో సత్కరించి సభ్యత్వ ధ్రువీకరణ పత్రాన్ని అందజేసి అభినందించారు.అదేవిధంగా ఎం. సదాశివ రెడ్డి రెడ్ క్రాస్ సొసైటీలో వైస్ పాట్రన్ సభ్యత్వం (రూ.12,000) స్వీకరించగా, కలెక్టర్ వారికి మెమెంటోను అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజ సేవలో విశేష పాత్ర పోషిస్తున్న డాక్టర్ జైపాల్ రెడ్డి వంటి వ్యక్తులు రెడ్ క్రాస్ వంటి అంతర్జాతీయ గుర్తింపు కలిగిన సేవా సంస్థలో సభ్యత్వం తీసుకోవడం అభినందనీయమన్నారు. జిల్లాలోని యువత తమ విలువైన సమయాన్ని సేవా కార్యక్రమాలకు కేటాయించి రెడ్ క్రాస్ సభ్యత్వం తీసుకుని సమాజ శ్రేయస్సుకు తోడ్పడాలని పిలుపునిచ్చారు.డాక్టర్ ఎం. జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా యువత, విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. ఇప్పుడు రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా మరింత విస్తృత స్థాయిలో ప్రజలకు సేవలందించే అవకాశం లభించడం ఆనందంగా ఉందన్నారు. ఈ అవకాశం కల్పించిన జిల్లా కలెక్ర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సమాజంలోని ప్రముఖులు, యువత, విద్యార్థులు కూడా రడ్ క్రాస్ సభ్యత్వం తీసుకొని సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏసీఎల్ బి గిరి, రెడ్ క్రాస్ నోడల్ అధకారి శశికుమార్, డాక్టర్ ఎం. జైపాల్ రెడ్డి, మర్రి సదాశివ రెడ్డి, దత్తాద్రి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభించిన సర్పంచ్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని సనుగుల ప్రాథమిక పాఠశాలలో సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సహకారంతో ఈ రోజు సనుగుల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. సమ్మర్ క్యాంప్ కార్యక్రమంలో భాగంగా బాలికలు మరియు మహిళలకు ఉపాధి నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కె. కవిత, గ్రామ సర్పంచ్ బొడిగె లావణ్య అనిల్ , ఉప సర్పంచ్ శనిగరపు స్వామి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్, శిక్షణ అందించే ట్యూటర్ మ్యాకల సుమలత మరియు గ్రామస్తులు హాజరయ్యారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు బాలికలు మరియు మహిళలు స్వయం ఉపాధి దిశగా ముందుకు వెళ్లేందుకు ఇలాంటి శిక్షణలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు ప్రస్తుతం ఈ శిక్షణ కార్యక్రమంలో సుమారు 20 మంది మహిళలు మరియు బాలికలు పాల్గొనే అవకాశం కల్పించబడింది. పాల్గొనే వారికి సంబంధించిన ఆధార్ వివరాలు మరియు ఫోటోలు సేకరించబడినవి. అలాగే శిక్షణ అందించే ట్యూటర్‌కు సంబంధించిన అర్హత పత్రాలను కూడా పరిశీలించడం జరిగింది.

ఈ కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంత మహిళలు మరియు బాలికలు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని స్వయం ఉపాధి అవకాశాలను పొందగలరని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.





# అస్వస్థతకు గురైన గ్రామదీపిక..!

## దీక్ష శిభిరంలో వడదెబ్బకు పడిపోయిన వైనం

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం.**


నేలకొండపల్లి మండలం లో గ్రామదీపికల నిరవదిక సమ్మెలో పాల్గొన్న గ్రామదీపిక అస్వస్థత కు గురైయ్యారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండల కేంద్రంలో తమ సమస్యలు పరిష్కారించాలని కోరుతూ గ్రామదీపికలు నిరవదిక సమ్మె ను చేపట్టారు. ఈ సమ్మె లో పాల్గొన్న గువ్వలగూడెం కు చెందిన గ్రామదీపిక మరియమ్మ శిభిరంలో ఒక్కసారిగా పడిపోయింది. పెరిగిన ఎండ తీవ్రతను తట్టుకోలేక అస్వస్థతకు గురి కావటంతో సహచర గ్రామదీపికలు వెంటనే హస్పిటల్ కు తరలించి ప్రధమ చికిత్స చేయించారు. ఆమె తో పాటు మరో ముగ్గురు ఎండ తీవ్రత వలన వడదెబ్బతో అస్వస్థత కు గురైనప్పటకీ శిభిరంలో నిరవదిక సమ్మె ను కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు ప్రాణాలు పోయిన ఆందోళన మాత్రం విరమించేది లేదని హెచ్చరించారు.



# ఇసుక వేలం పాటను సద్వినియోగం చేసుకోవాలి.

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం..**

నేలకొండపల్లి మండలం లో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఉన్న ఇసుక వేలం పాట ను సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి తహశీల్దార్ పి.రాంప్రసాద్ సూచించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆయన చాంబర్ లో శనివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....గతంలో వివిధ ప్రాంతాలలో అక్రమంగా తరులుతున్న ఇసుక ను సీజ్ చేశారు. మొత్తం 23 క్యూబిక్ మీటర్ల ఇసుక ను స్థానిక తహశీల్దార్ కార్యాలయం లో సీజ్ చేసినట్లు తెలిపారు. ఆ ఇసుక ను మైనింగ్ అండ్ జియోలాజీ అసిస్టెంట్ డైరెక్టర్ ఉత్తర్వలు ప్రకారం ఈ నెల 30 న వేలం పాట నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు క్యూబిక్ మీటర్ రూ.642 కు వేలం పాట నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు రూ.14.766 డిపాజిట్ చేసి వేలం పాటలో “పాల్గోనాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర రాని పక్షంలో “వేలం పాట ను రద్దు చేసే అధికారం ఉందని పేర్కొన్నారు. వేలం పాట లో ఇసుక ను దక్కించుకున్న వారు వెంటనే మొత్తం డబ్బు ను చెల్లించాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ కనకం నరసింహారావు, మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్స్ ఆలస్యం మధుసూధన్రావు, అల్లం రవికుమార్ లు ఉన్నారు.



# ప్రభుత్వంతో తాడోపేడో తెల్చుకుంటాం.

## బిక్షాటన చేస్తూ నిరసన తెలిపిన గ్రామదీపికలు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం..**

నేలకొండపల్లి మండలం గ్రామదీపికల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తో తాడోపేడో తెల్చుకుంటామని సంఘం జిల్లా నాయకురాలు రాజపుత్ర పార్వతీబాయి హెచ్చరించారు. గ్రామదీపికల నిరవదిక సమ్మె లో భాగంగా రెండో రోజు శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. పట్టణంలో బిక్షాటన చేస్తూ విన్నూత నిరసన కార్యక్రమం చేశారు. ప్రభుత్వం వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్నా మా హామీలు అమలు చేయటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో 58 ను సవరించాలని కోరారు. సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని. రూ.26 వేల వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. వేతనాలు పెంచుతామని ఇచ్చిన హామీ ని నేటి వరకు అమలు కావటం లేదని అగ్రహాం వ్యక్తం “చేశారు. ప్రభుత్వం తమ న్యాయమైన కోర్కెలు తీర్చే వరకు ప్రత్యక్ష “ ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వంతో పోరాడాతామని, నిరసనలు దశల వారీగా చేపట్టనున్నట్లు తెలిపారు. చాలీచాలనీ వేతనాలు,సమస్యలు పరిష్కారం చేయకుంటే బిక్షం ఎత్తుకుని విధులు నిర్వహించాలా ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంతో గ్రామదీపికల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



# బోల్లికుంటలో రూ.60 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన.

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, కలెక్టర్లు, మాజీ మేయర్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ డివిజన్ బోల్లికుంట గ్రామంలో రూ.60 లక్షల నిధులతో చేపడుతున్న కూడలి అభివృద్ధి పనులు, సిసి రోడ్లు మురుగు కాలువల నిర్మాణ పనులకు హన్మకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు చాహాత్ బాజ్ పాయి, డాక్టర్ సత్య శారద జిడబ్లుఎంసి మాజీ మేయర్ మేయర్ గుండు సుధారాణి లతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే నిజమైన అభివృద్ధి మహర్దశను చేరుకుంటుందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని,ముఖ్యంగా ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు.పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి పేరుతో దోచుకున్నారని,ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు శాలువాతో సన్మానించి, కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు.



# శ్రీ వాసవీ మాత దేవాలయం చైర్మన్ గా అంచూరి శ్రీనివాస్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**



వరంగల్ ములుగు రోడ్డులోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయం, చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గా కాకతీయ కాలనీ ప్రాంతానికి చెందిన అంచూరి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. గత 22 సంవత్సరాలుగా దేవాలయ ప్రధాన కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న అంచూరి శ్రీనివాస్ 2026 - 2028 సంవత్సరానికి గాను చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా వెనిశెట్టి విశ్వనాథ్, కోశాధికారిగా అడ్డగూడి భాస్కర్, ఎగ్జిక్యూటివ్ చైర్మన్ గా కాపర్తి శ్రీనివాస్, సీనియర్ వైస్ చైర్మన్ గా కంభంపాటి రమణయ్య, వైస్ చైర్మన్ గా డాక్టర్ బోనగిరి విజయలక్ష్మి, సహాయ కార్యదర్శిగా గుండా నాగేశ్వర్ రావులు ఎన్నికైనట్లు అంచూరి శ్రీనివాస్ వెల్లడించారు. నూతన కార్యవర్గంతో కలిసి దేవాలయం అభివృద్ధికి నిరంతరం పాటు పడతానని ఈ సందర్భంగా అంచూరి స్పష్టం చేశారు.

# ఉర్సు చెరువు బండ్ సుందరీకరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి.

## అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్లు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్ పాయి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం పబ్లిక్ హెల్త్ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉర్సుగుట్ట -- రంగసముద్రం చెరువు బండ్ సుందరీకరణ అభివృద్ధి పనుల పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా పనుల నాణ్యత, పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్లు, అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులు ప్రమాణాలతో చేపట్టాలని సూచించారు.అదేవిధంగా చెరువు బండ్ పరిసరాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దడంతో పాటు ప్రజలకు మెరుగైన వాతావరణం కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో బల్దియా ఇంజినీర్ సంతోష్ బాబు, సిటీ ప్లానర్ రవీంద్ర రాడేకర్, తహసిల్దార్ ఇక్బాల్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# 40వ డివిజన్లో నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయకుంటే.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తాం.

## మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

డివిజన్లోని ఇండ్లకు ఎలక్ట్రికల్ అధికారులు నిరంతరం నాణ్యమైన కరెంటును సరఫరా చేయకుంటే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని 40 డివిజన్ మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు శనివారం రోజున ఉర్సు ప్రతాప్ నగర్ లో బి ఆర్ ఎస్ పార్టీ సమావేశానికి మరుపల్ల రవి అధ్యక్షత వహించి మాట్లాడినారు ప్రతిరోజు కనీసం ఐదు నుండి 10 సార్లు కరెంటు నిలిచిపోతుందని కొన్ని ప్రాంతాలలో లో వోల్టేజి సమస్యలు నెలకొన్నవని రాత్రి వేళలో ప్రజలు జాగరణ చేయవలసి వస్తుందని కరెంటుతో పనులు చేసుకునే వృత్తిదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు నేటి రోజులలో విపరీతమైన ఎండలు ఉండటం వలన గాలి రాక ఊపిరాడక ఇబ్బందులు పడుతుంటే కరెంటు తరచుగా నిలిచిపోవడం వలన రోగులు వృద్ధులు పిల్లలు ఇబ్బందులు పడుతున్నారన్నారు గత కేసిఆర్ ప్రభుత్వంలో కరెంటు సరఫరా నిరంతరంగా కొనసాగిందని ఎటువంటి అంతరాయం కలగలేదని నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో గాలి దుమారం వర్షములు లేకున్నా నేడు తరచుగా కరెంటు నిలిచిపోతుందన్నారు ఇప్పటికైనా ఎలక్ట్రికల్ అధికారులు స్పందించి నిరంతరం కరెంటును సరే సరే చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ సమావేశంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు మరుపల్ల గౌతం, శెట్టి మోహన్, పోలె పాక రాజన్ బాబు, అంకం దేవానంద్, కుండె రాజు, గోనె మధు, బౌరి శెట్టి సదానందం, కల్యాణపు వెంకటేశ్వర్లు, అస్మా సమీనా, అన్న శ్రీనివాస్,చీర రమేష్, క్యాతం రాజేందర్, గౌడ కోటేశ్వర్, కుండె సదానందం, నరిగె సదానందం తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో.

## నూతనంగా ఎన్నికైన ధర్మకర్తల మండలి సభ్యులు.

## దక్షిణ ముఖ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శనివారం కాశిబుగ్గలోని చారిత్రకమైన శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో సప్తమి శనివారం ఉదయం దక్షిణ ముఖ ఆంజనేయస్వామి వారికి పంచామృతాలతో నూతనముగా ఎన్నికైన చైర్మెన్ గోషికొండ శకుంతల సుధాకర్ ధర్మకర్తలు నీలం అరుణ శ్రీనివాస్, పల్లకొండ రాజమణి రమేష్, మెడికుర్తి లోకేష్ , పిట్టల కోటేశ్వర్, ఆలయ ప్రధాన అర్చకులు ఆరుట్ల కృష్ణమచార్యుల మంత్రోత్సవములతో ఘనంగా అభిషేకములు, పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వామి వారి పూజలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తదనంతరం సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్కిరెడ్డి పూర్ణిందర్ రెడ్డి మరియు శ్రీ సీతారామాంజనేయ దేవాలయం చైర్మన్ దాసరి రాజేష్ శ్రీ రంగనాథ స్వామి దేవాలయానికి నియమింపబడినటువంటి చైర్మన్ మరియు ధర్మకర్తలను శాలువలతో సత్కరించడం జరిగినది.





# యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**




నేడు ఆదివారం 24 న నిర్వహించనున్న యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షలను పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు చేస్తునట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాల నుండి ఐదు వందల మీటర్ల పరిధిలో రేపు ఉదయం 6 గంటల సాయంత్రం 6 గంటల వరకు సెక్షన్ 163 బి. ఎన్. ఎన్. ఎస్ చట్టాన్ని అనుసరించి గుమి కూడడం, ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమని ఎవరైనా ఈ ఉత్తరం అతిక్రమిస్తే చట్టపర చర్యలు తప్పవని సిపి తెలిపారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# పాలీసెట్ ఫలితాల్లో శివనగర్ గోల్డెన్ ఓక్ స్కూల్ విద్యార్థి అద్భుత ప్రతిభ.

## రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంక్ సాధన.

## గోల్డెన్ ఓక్ స్కూల్ చైర్మన్ గంట రవికుమార్ హర్షం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త




శనివారం విడుదలైన తెలంగాణ పాలీసెట్ ఫలితాల్లో శివనగర్‌లోని గోల్డెన్ ఓక్ స్కూల్ విద్యార్థి నామాల లోకేష్ అసాధారణ ప్రతిభ కనబరిచారు. కఠినమైన పోటీతో కూడిన ఈ పరీక్షలో సదరు విద్యార్థి రాష్ట్రస్థాయిలోనే 1వ ర్యాంక్ సాధించి సరికొత్త రికార్డు సృష్టించారు.పాఠశాలలో అందించిన నాణ్యమైన విద్యాబోధన, ప్రత్యేక ప్రణాళికలు ఉపాధ్యాయుల నిరంతర పర్యవేక్షణ వల్లే ఈ ర్యాంక్ సాధ్యమైందని విద్యార్థి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఈ విద్యార్థి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పాఠశాల మేనేజ్‌మెంట్ ఉపాధ్యాయ బృందం ఆకాంక్షించారు.
విద్యార్థి సాధించిన ఈ ఘన విజయం పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ గంట రవికుమార్ మాట్లాడుతూ.. విద్యార్థి మొదటి నుండి చదువులో ఎంతో ప్రతిభావంతుడని, క్రమశిక్షణ, కష్టపడే తత్వమే ఈ రోజు రాష్ట్రస్థాయిలో ఇంతటి ఉత్తమ ర్యాంక్ రావడానికి కారణమని కొనియాడారు. అహర్నిశలు శ్రమించి ఈ విజయాన్ని అందుకున్న విద్యార్థిని, అందుకు సహకరించిన వారి తల్లిదండ్రులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

# పదోన్నతులతోపాటు బాధ్యతలు కూడా పెరుగుతాయి.

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

పదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ సిటీ ఆర్మ్‌డ్ రిజర్వు విభాగంలో హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందిన బి. రాజేందర్ ప్రసాద్, కే రమణ చారి శనివారం వరంగల్ పోలీస్ కమిషనర్ మర్యాదపూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ అధికారులు అప్పగించిన పనులను సమర్థవంతంగా నిర్వర్తించాలని పేర్కొన్నారు. అనంతరం పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుళ్లకు సీపీ చేతుల మీదుగా పదోన్నతి చిహ్నాన్ని యూనిఫారంపై అలంకరించారు





# వరంగల్ జిల్లా ఉప సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులుగా.

## సంగెశీ మండలం గుంటూరు పెల్లి గ్రామ ఉపసర్పంచ్ దండా నరేష్ ఎన్నిక.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ జిల్లా ఉప సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన సంగెం మండలం గుంటూరు పల్లి గ్రామ ఉప సర్పంచ్ దండా నరేష్ పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించి, స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుండాలని కోరారు.



# అనారోగ్యంతో బాధపడుతున్న.

## 26వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు జన్ను భాస్కర్ ను పరామర్శించి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చిన.

## వరంగల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ అయూబ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త



వరంగల్ తూర్పు నియోజకవర్గం కు చెందిన కాంగ్రెస్ పార్టీ 26వ డివిజన్ అధ్యక్షుడు జన్ను భాస్కర్ గత కొంతకాలంగా పక్షవాతం కు గురై ఇంటికి పరిమితమైనాడు కానీ ఆర్థిక స్థితిగతుల కారణంగా సరైన వైద్యం అందకపోవడం. భాస్కర్ ని ఎంతో మానసికంగా కుంగ తీయడం జరిగినది కానీ హాస్పిటల్లో ఉన్నప్పుడైతేనేమి ఇంటికి తీసుకువచ్చిన తర్వాత కూడా అనేకమార్లు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భాస్కర్ కి మనోధైర్యం చెపుతూ నీకు అండగా మేము ఉంటామని చెప్పి భరోసా కల్పించడం జరుగుతోంది దీనిలో భాగంగా నేడు అతనికి నడవడానికి మెడికల్ స్టిక్ ను అందిస్తూ అతనికి మందులు ఖర్చుకై ఆర్థిక సాయం చేయడం జరిగినది కాంగ్రెస్ పార్టీకి ఎంతో కష్టపడ్డా జన్ను భాస్కర్ ని ఆయన యొక్క స్థితిగతులను రాష్ట్ర నాయకత్వానికి తెలియపరచి అతని మేలు జరిగే విధంగా సహకరిస్తానని జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ అయూబ్ భాస్కర్ కుటుంబానికి భరోసా కల్పించినారు కార్యక్రమంలో వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షుడు కొరివి పరమేష్ జిల్లా మైనార్టీ నాయకుడు కమాలుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి మున్సిపల్ లోని అన్ని శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం

## కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి మున్సిపల్ కి చెందిన కమిషనర్, పట్టణ ప్రణాళిక, శానిటైజేషన్, ఇంజనీరింగ్, రెవెన్యూ, వాటర్ వర్క్స్ అన్ని విభాగాల అధికారులతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ మున్సిపల్ లోని శానిటైజేషన్, ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక విభాగం అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి అని, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న భవనాలకు అనుమతి ఇస్తే అధికారులపై చర్యలు తప్పవని అదే సమయంలో నిబంధనలకు అనుగుణంగా ఉన్న వాటికి తప్పక అనుమతి ఇవ్వాలని అన్నారు. అధికారులు ఎవరినైనా డబ్బులు అడిగితే క్యాంపు కార్యాలయంలో పిర్యాదు చేస్తారని నా దృష్టికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదని అన్నారు. అవినీతి చేయాలనుకునే అధికారులు వేరే చోటకి బదిలీ చేసుకోవచ్చు అని అన్నారు. ప్రజా ప్రతినిధుల ఒత్తిడికి తలొగితే మీ భవిష్యత్తు నాశనం అవుతుంది అని అనవసరంగా భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు అని అన్నారు







# నిరాశయులకు అన్నదానం.


కమాన్ పూర్‌నీలగిరి వార్త

కరోనా కారణంగా వారం రోజుల వ్యవధిలో ఇద్దరు కుమారులను కోల్పోయిన గోదావరిఖని మార్కండేయ కాలనీకి చెందిన రామిళ్ల రామలింగం--మంగళ దంపతులు గత ఐదు సంవత్సరాలుగా వారి జ్ఞాపకార్థం సమాజహిత కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. శనివారం తమ కుమారుడు రామిళ్ల శైలేంద్రకుమార్ ఐదవ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి స్థానిక ఫైవ్ ఇంక్లైన్ ఏరియాలోని అమ్మ పరివార్ ఆశ్రమంలో నిరాశ్రయులకు అన్నదానం చేసారు. పండ్లు, స్వీట్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తీవ్ర విషాదాన్ని తట్టుకొని సేవా కార్యక్రమాలు చేపడుతున్న రామిళ్ల దంపతుల సేవాభావం అభినందనీయమన్నారు. సమాజంలోని దాతలు కూడా వీరిని ఆదర్శంగా తీసుకొని నిరాశ్రయులను ఆదుకోవడానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామిల్ల కుటుంబ సభ్యులు శైలజ, వైష్ణవి, వణుష్ణ, రాజేంద్రకుమార్, జ్యోతి, విశ్వజిత్, నిత్యసాయి, మహేంద్ర కుమార్, సుప్రియ, కృతిక్, రవీంద్రకుమార్, గురుపాదం, మిత్రులు మేజిక్ రాజా, మేజిక్ హరి, చంద్రపాల్, ఆశ్రమ నిర్వాహకులు నాగరాజు, కరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు రోజుల పసికందు మృతదేహం లభ్యం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాంబే క్లాత్ హౌస్ పక్కన ఉన్న మునిరిబాగ్ గల్లీలో రెండు రోజుల పసికందు మృతదేహం కనిపించడంతో స్థానికులు శనివారం ఉదయం డయల్-100కు సమాచారం అందించారు.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పసికందు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు.పట్టణ సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. పెద్ద కోడప్పగల్ గ్రామానికి చెందిన గంగామణి అనే మహిళ శుక్రవారం ఉదయం మృత శిశువుకు జన్మనిచ్చినట్లు తెలిసింది. అనంతరం కుటుంబ సభ్యులు పసికందును ఖననం చేసినప్పటికీ, ఖననం సరిగా జరగకపోవడంతో కుక్కలు మృతదేహాన్ని బయటకు తీసి ఉండవచ్చని ప్రాథమిక విచారణలో తేలిందన్నారు.ఈ ఘటనపై పూర్తి వివరాలు సేకరిస్తూ కేసు నమోదు చేసి తదుపరి చర్యలు తీసుకుంటున్నట్లు పట్టణ సీఐ వెల్లడించారు.




# బైపాస్ రోడ్ లలో నిర్మించిన డివైడర్ లు ఎత్తుగా లేక పోవడం తో అనేక ప్రమాదాలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

సిపిఐ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ కడారి. రాములు రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ లో సిపిఐ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ కడారి. రాములు మాట్లాడుతూ వేములవాడ లో ఫస్ట్, సెకండ్ బైపాస్ రోడ్ లలో నిర్మించిన డివైడర్ లు ఎత్తుగా లేక పోవడం తో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇట్టి విషయమై గతంలోనే అనేక సార్లు అర్అండ్ బి అధికారులకు తెలియజేసినప్పటికి ఎలాంటి స్పందన లేదని, వెంటనే అధికారులు డివైడర్ లు ఎత్తు పెంచి, సూచిక బోర్డులు పెట్టాలని, దక్షిణ కాశీగా విలసిల్లుతున్న వేములవాడ కు ప్రతి యేటా కోట్లాది మంది భక్తులు వస్తున్నారని సౌకర్యాలు మాత్రం ఆ స్థాయిలో జరగడం లేదని అన్నారు. రోడ్ల పక్కన డ్రైనేజీ లపై బిళ్ళలు ఏర్పాటు చేయాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఐ నాయకులు వేములవాడ రూరల్, మండల కార్యదర్శి శ్రీరాములు, పెంట. మల్లేశం, నరేష్, గాజుల. రమేష్, శేఖర్, నర్సయ్య, సామల. మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.



# జాగిలాలతో తనిఖీలు..

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

గంజాయి, ఇతర మత్తు పదార్థాల పూర్తిస్థాయి నివారణే లక్ష్యంగా పోలీసులు కఠిన చర్యలు చేపడుతున్నారు. గంజాయి, డ్రగ్స్ వినియోగం, అక్రమ రవాణాను అరికట్టేందుకు మందమర్రి సీఐ పర్సా రమేష్ అధ్వర్యంలో శిక్షణ పొందిన జాగిలాలతో మందమర్రి పరిసర ప్రాంతాలలో శనివారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రమేష్ మాట్లాడుతూ మత్తు రహిత సమాజమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రంలో గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల పూర్తిస్థాయి నివారణే లక్ష్యంగా పోలీసులు కఠిన చర్యలు చేపడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్ నిర్మూలనకు ప్రభుత్వం, ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో పట్టణంలో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. సిఐ వెంట ఎస్.ఐ నరేష్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.





# నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పనే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..
రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని శనివారం రోజున కే కన్వెన్షన్ హాల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించిన మెగా జాబ్ మేళాను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుమారు 30 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరీంనగర్లో గతంలో నిర్వహించిన జాబ్ మేళాల్లో ఎంపికైన రాజన్న సిరిసిల్ల జిల్లా అభ్యర్థులకు విప్ ఆది శ్రీనివాస్ నియామక పత్రాలు అందజేశారు

**అనంతరం విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రజల సమస్యల పరిష్కారానికి 99 రోజుల ప్రణాళికను అమలు చేస్తున్నారని తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో సమావేశాలు నిర్వహిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నామని చెప్పారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం జాబ్ మేళాలను నిర్వహిస్తోందని, ఇప్పటివరకు రాష్ట్రంలో సుమారు 70 వేల ఉద్యోగాలు కల్పించామని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ రంగంలో కూడా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ మెగా జాబ్ మేళాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో గ్రూప్-1, ఉపాధ్యాయ నియామకాలు సహా పలు ఉద్యోగ నియామక ప్రక్రియలు చేపట్టామని మరిన్ని ఉద్యోగ నియామకాలు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని వారి కోసం సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తున్నామని, పరిశ్రమలు స్థాపించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మహిళా సంఘాలకు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా రుణాలు అందిస్తున్నామని, యువతి యువకులు ఈ మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.







## ఎస్సీ సెల్ చైర్మన్ గా పైడిమల్ల నర్సింగ్ నియామకం.

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి**

: కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ గా పైడిమల్ల నర్సింగ్ ను నియమించినట్లు ప్రకటన ద్వారా తెలిపారు. శనివారం హైదరాబాద్ గాంధీ భవన్ వేదికగా రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ, వైస్ చైర్మన్ సుదర్శన్ రావుల చేతుల మీదుగా నర్సింగ్ నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా నర్సింగ్ మాట్లాడుతూ తన పై నమ్మకంతో బాధ్యత అందించిన కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్యేలు ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వినోద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని పనిగట్టుకుని కాంగ్రెస్ పార్టీ పై చేస్తున్న కుట్రలు ఎండగడతానని అన్నారు.




## పారిశుధ్య కార్మికుల గోడు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి**

పర్యావరణ పరిరక్షణకు నిరంతరం పాటుపడుతున్న సులబ్ కాంప్లెక్స్ కార్మికులు నాలుగు నెలలుగా జీతాలు రావడం లేదంటూ మంచిర్యాల జిల్లా మందమర్రి ప్రెస్ క్లబ్ వేదికగా శనివారం తమ గోడు వెళ్లబోసుకున్నారు. కార్మికులు మాట్లాడుతూ పరిశుభ్రత కాపాడటంలో తాము అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు. మందమర్రి పట్టణం లోని సులబ్ కాంప్లెక్స్ లలో కాంట్రాక్ట్ ప్రతిపాదన పనిచేస్తున్న ఉద్యోగులకు గడిచిన నాలుగు, ఐదు నెలలుగా జీతాలు రావడం లేదని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలు లేక కుటుంబ పోషణ కూడా కష్టంగా మారిందని సూపర్వైజర్ అఖిలేష్ కుమార్ ను పలుమార్లు సంప్రదించగా అధికారులు తమ బిల్లుల పై సంతకం చేయడం లేదని, అందువల్ల జీతాలు ఇవ్వలేకపోతున్నట్లు చెప్పినట్లు కార్మికులు పేర్కొన్నారు. సింగరేణి అధికారులు వెంటనే చొరవ తీసుకుని సులబ్ కాంప్లెక్స్ లలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను గుర్తించి పెండింగ్‌లో ఉన్న జీతాలను త్వరితగతిన చెల్లించాలని పారిశుధ్య కార్మికులు తమ గోడు వెళ్లబోసుకున్నారు..




# అధికారులను ఆదేశించిన సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**


రానున్న వర్షాల నేపథ్యంలో సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి ఎటువంటి ఆటంకం లేకుండా కొనసాగించడం కోసం సింగరేణి యాజమాన్యం ప్రత్యేక చొరవ తీసుకుంటోంది. వర్షాకాలంలోనూ థర్మల్ విద్యుత్ కేంద్రాలకు తగినంత బొగ్గును సరఫరా చేయాలన్న రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ఆదేశం మేరకు సింగరేణి సంస్థ సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి శనివారం అన్ని ఏరియాలలోని జనరల్ మేనేజర్లతో సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం సింగరేణి సంస్థ ఉత్పత్తి చేస్తున్న బొగ్గులో 95% బొగ్గు ఓపెన్ కాస్ట్ గనుల నుంచి వస్తోందని, భారీ వర్షాలు కురిసినప్పుడు ఓపెన్ కాస్ట్ గనుల్లో నీరు నిలువ ఉండి ఉత్పత్తికి ఆటంకం కలుగుతుందని అన్నారు. నీటిని బయటకు తోడి ఉత్పత్తిని కొనసాగించేందుకు సింగరేణి సంస్థ ఇప్పటికే అన్ని ఓపెన్ కాస్ట్ గనుల్లో వందకు పైగా భారీ పంపులను, మోటార్లను ఏర్పాటు చేసిందని అన్నారు. భారీ వర్షాల వల్ల నీటి పరిమాణం మరింత పెరిగే అవకాశం ఉన్నందున కంపెనీ పంపులతో పాటు కొన్ని ప్రైవేటు పంపులను కూడా ఏర్పాటు చేసి ఓవర్ బర్డెన్ మరియు బొగ్గు బెంచీల వద్ద నీరు నిలువ లేకుండా చూడాలని, హాల్ రోడ్లను పటిష్టపరచుకోవాలని బుద్ధప్రకాష్ జ్యోతి ఏరియా జీఎంలను ఆదేశించారు. తగినన్ని పంపులను సమకూర్చుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. గత రెండేళ్లుగా వర్షాల వల్ల తీవ్రంగా బొగ్గు ఉత్పత్తిని కోల్పోయిన ఉపరితల గనుల పై ఆయా ఏరియాల జీఎంలతో మాట్లాడి ఈ ఏడాది మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో విద్యుత్ వినియోగం బాగా పెరిగిన నేపథ్యంలో సింగరేణితో ఇంధన సరఫరా ఒప్పందం ఉన్న థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గును యథావిధిగా కొనసాగించడానికి అన్ని ఏరియాలలోని యాజమాన్యాలు తగు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు ప్రతీ ఏరియా సాధించిన బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా, ఓవర్ బర్డెన్ తొలగింపు పై కూడా ఆయన నిశితంగా సమీక్షించారు. వర్షాకాలం ప్రారంభం అయ్యేనాటికి వీలైనంత ఎక్కువ బొగ్గును ఉత్పత్తి చేయాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా భారీ యంత్రాలతో పూర్తి పనిగంటలు సద్వినియోగం చేయాలని, మానవ వనరులను కూడా పూర్తిస్థాయిలో వినియోగించాలని ఆయన ఆదేశించారు. ఈ విషయం పై ఇప్పటికే మల్టీ డిపార్ట్ మెంటల్ టీం సమావేశాల్లో వివరిస్తూన్నారని, కంపెనీ ప్రస్తుతం ఎదుర్కొంటున్న సవాళ్లను కార్మికులకు వివరిస్తూ ప్రతీ ఉద్యోగి సంస్థ అభివృద్ధికి పాటుపడేలా చైతన్య పరచాలని ఆయన కోరారు. సమావేశంలో సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్. వి సూర్య నారాయణ, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ కె. వెంకటేశ్వర్లు, డైరెక్టర్ పర్సనల్ మరియు ఫైనాన్స్ గౌతమ్ పోట్రు, డైరెక్టర్ తిరుమల రావు, ఈ.డీ బి. వెంకన్న, జీఎం టి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## చంద్రగిరి గ్రామంలోని రైతుల పొలాల్లో అకస్మాత్తుగా మంటలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వెంటనే ఫైర్ సిబ్బంది, పోలీస్ శాఖకు సమాచారం అందించిన గ్రామ సర్పంచ్ ముత్త సంజన మహేష్ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం చంద్రగిరి గ్రామంలోని రైతుల పొలాల్లో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న గ్రామ సర్పంచ్ ముత్త సంజన మహేష్ వెంటనే ఫైర్ సిబ్బంది, పోలీస్ శాఖకు సమాచారం అందించి, గ్రామ యువకులతో సంఘటనా స్థలానికి చేరుకుని సమన్వయంతో పనిచేసి మంటలను అదుపులోకి తీసుకురావడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, రైతులు మరియు గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పొలాల్లో అగ్ని ప్రమాదాలకు దారితీసే చర్యల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రమాద సమయంలో వెంటనే స్పందించి సహకరించిన ఫైర్ సిబ్బందికి, పోలీస్ శాఖకు మరియు గ్రామ యువకులకు సర్పంచ్ ముత్త సంజన మహేష్ కృతజ్ఞతలు తెలిపారు.







# ఉత్పత్తి లక్ష్యాల సాధనే ధ్యేయం - జిఎం రాధాకృష్ణ..






**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మందమర్రి ఏరియా వ్యాప్తంగా బొగ్గు గనులు, కార్యాలయాల్లో మల్టీ డిపార్ట్‌మెంటల్ సమీక్ష సమావేశాలు జరుగుతున్నాయి. శనివారం ఏరియా పరిధిలోని కాసిపేట ఒకటవ ఇన్‌క్లైన్ భూగర్భ గని మొదటి, రెండవ, మూడవ షిఫ్ట్ ఉద్యోగులతో ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మందమర్రి ఏరియా ప్రగతిలో కాశీపేట-01 భూగర్భ గని అత్యంత వ్యూహాత్మకమైన మరియు కీలకమైన పాత్ర పోషిస్తోందన్నారు. ఎంతో నమ్మకమైన రికార్డు, సుదీర్ఘమైన చరిత్ర కలిగిన ఈ గని, క్లిష్టమైన భూగర్భ పరిస్థితుల్లోనూ కార్మికుల అచంచలమైన శ్రమ, అద్భుతమైన నైపుణ్యంతో నిరంతరం నాణ్యమైన బొగ్గు ఉత్పత్తిని అందిస్తు ఏరియాకు ప్రధాన ఆర్థిక వనరుగా నిలిచిందని కొనియాడారు. గని ఉద్యోగులు చూపే క్రమశిక్షణ, రక్షణ ప్రమాణాల పట్ల వారి నిబద్ధత సంస్థకే ఆదర్శమన్నారు. భూగర్భ గనులలో ఉండే సహజసిద్ధమైన సవాళ్లను అధిగమిస్తూ, రక్షణ ప్రమాణాలకు ప్రథమ ప్రాధాన్యతనిస్తూ బొగ్గు వెలికితీయడంలో ఇక్కడి ఉద్యోగుల కృషి అమోఘమైనదని ప్రశంసించారు. రాబోయే రోజుల్లో కూడా ఇదే ఉత్సాహంతో అధునాతన సాంకేతిక పద్ధతులను అవలంబిస్తూ, నిర్దేశిత వార్షిక ఉత్పత్తి లక్ష్యాలను సాధించి ఏరియా ప్రగతిలో ఈ గని ఎప్పుడూ అగ్రగామిగా నిలవాలని జిఎం రాధాకృష్ణ పిలుపునిచ్చారు. భూగర్భ గనిలో సురక్షితమైన పని వాతావరణం, శాస్త్రీయ రక్షణ పద్ధతుల పెంపుదల, సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల కొరకు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు మరియు ఆర్థిక (ఫైనాన్స్) సంబంధిత విషయాలను అధికారులు ఉద్యోగులకు వివరించారు. అదేవిధంగా కంపెనీ భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలు, రాబోయే రోజుల్లో ఎదుర్కోబోయే సవాళ్లు మరియు వాటిని అధిగమించి నిర్దేశిత లక్ష్యాలను ఎలా చేరుకోవాలో చర్చించారు. గని ఉద్యోగులు యాజమాన్యం సూచించిన సలహాలు, సూచనలను నిరంతరం పాటించడం ద్వారా ఉత్పత్తి, ఉత్పాదకతను మరింత పెంచవచ్చని అధికారులు పేర్కొన్నారు. సింగరేణి సంస్థ తమ గనుల నుండి వెలికితీసే బొగ్గు నాణ్యతను మరింత మెరుగుపరచడానికి సమగ్ర నాణ్యత నియంత్రణ చర్యలను చేపట్టి వినియోగదారులకు అత్యుత్తమ శ్రేణి బొగ్గును అందించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషిచేయాలని అన్నారు. భూగర్భంలో బొగ్గును వెలికితీసే క్రమంలో నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకుండా తగిన జాగ్రత్తలు వహించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జిఎం జీ.ఎల్ ప్రసాద్, ఏ.ఐ.టీ.యూ.సీ బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, కే.కే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఆర్.వి.ఎస్.ఆర్.కే ప్రసాద్, డి.జీ.ఏం పర్సనల్ అశోక్, కిరణ్ కుమార్, క్వాలిటీ ఇంచార్జ్ ప్రదీప్, గని మేనేజర్ సతీష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్యామ్, గౌస్ జీషాన్ అధికారులు మరియు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.